ఈనాడు ప్రకాశం

మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

పారిశుద్ధ్యంలో ప్రథమం 2లో

నీరొస్తే ఆ మూడు వనరులకూ గండమే 7లో

ఉత్పత్తి పెంచొద్దు పొగాకు రైతుల వినతి 15లో



'చేత వెన్నముద్ద... చెంగల్వ పూదండ'... అంటూ బాలకృష్ణుని సౌందర్యానికి ప్రతీకగా స్తుతిస్తూ మురిసిపోతాం. జన్మాష్టమి వచ్చిందంటే ఆ సందడే వేరు. ప్రతి తల్లీ తన బిడ్డను కృష్ణుడి వేషంలో చూడాలనుకుంటుంది. ఇక పాఠశాలలూ ఈ మురిపాలకు వేదికలవుతున్నాయి. అబ్బాయిలైతే కృష్ణులు... అమ్మాయిలేమో గోపికలు... మొత్తంగా ప్రతి బడీ బృందావనంలా భాసిల్లుతుంది. మన పండుగల విశిష్టతను పిల్లలకు తెలియజెప్పడంలో భాగంగా... కృష్ణాష్టమి వేళ పిల్లలంతా ఇలా సందడి చేశారు. అద్దంకి శ్రీచైతన్య పాఠశాలలో వేడుక దృశ్యమిది.



సప్తతి స్మరణ

మన స్వాతంత్ర్యానికి ఇది సప్తతి... 70 ఏళ్లుగా మనం పీల్చే స్వేచ్ఛా పరిమళాలు ఎందరో మహోన్నతుల కృషిఫలం... ఏటా పంద్రాగస్టు రోజున అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవడం మనకు గర్వకారణం. మరోసారి ఆ పండుగ రానే వచ్చింది. పదండి ఒక్కసారి నేపథ్యంలోకి వెళ్లి వద్దాం..

–'స్వరాజ్య భానులు'... ప్రత్యేక కథనం మధ్యపేజీల్లో

ఆశల 'సాగరం'

- జిల్లాలో దాహం తీరే దారి కరవు
- ఒంగోలు సహా ముఖ్య ప్రాంతాల్లో నీటి కష్టాలు
- సాగర్ జలాల విడుదలపై స్పష్టత ఇవ్వని పాలకులు

ఒంగోలు

ప్రాణ జలం... అవును జిల్లాకు ఇప్పుడు జలం ప్రాణాధారమే. తడారిన గొంతులు తడవాలన్నా... దాహార్తితో ఉన్న జీవానికి ఊపిరి పోయాలన్నా... కన్నీళ్లను మింగుతున్న పశ్చిమ వాసులకు గుక్కెడు నీళ్లు దొరకాలన్నా నీరు రావాల్సిందే. మరి జిల్లాలో తాగునీటి ప్రధాన వనరైన సాగర్ జలాల విడుదలపై స్పష్టత లేదు. ఇప్పుడున్న జలాలు అడుగంటిపోతే, అంటే ఇంకో పదిరోజులు గడిస్తే జిల్లాకు దుర్భిక్షమే...!

'నగరంలో నీటిని పొదుపుగా వాడాలి. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇకపై అయిదు రోజులకు ఒకసారి మంచినీటిని సరఫరా చేస్తాం. సాగర్ జలాలు ఎప్పుడు వస్తాయో తెలియదు, వచ్చేనెలల్లో రావచ్చు. రాకుంటే చేసేదేం లేదు'
– ఒంగోలులో అధికారి మాటలు...!

'మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. సాగర్ జలాలు అయిపోగా, బోర్ల నుంచి నీళ్లు పడడం లేదు. ఇంకో 10, 15 రోజులు సర్దుబాటు చేయగలం. తర్వాత దేవుడిపైనే భారం వేయాలి'
– గ్రామీణ నీటి సరఫరా విభాగంలో అధికారి మాటలు...!

'జిల్లాకు ఈ పరిస్థితుల్లో సాగర్ నీరు అత్యవసరం. అడుగుతున్నాం, కానీ ఇస్తారో లేదో కూడా స్పష్టత రావడం లేదు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, నేతలు అందరం వెళ్లి కూర్చుని మాట్లాడాలి. లేకుంటే నీటికి సంకట పరిస్థితి వస్తుంది.'
– ఇవీ ఓ కీలక ప్రజాప్రతినిధి వ్యాఖ్యలు...!

ఉన్న నీళ్లు ఎప్పుడు అయిపోతాయో తెలియదు, మళ్లీ నీళ్లు ఎప్పుడు చేరుతాయో తెలియదు. ఇదీ జిల్లాలో పరిస్థితి. వర్షాలనే నమ్ముకుంటే ఈ ఏడాది కూడా దుఃఖం తప్పలేదు. అత్యవసరంగా 5 టీఎంసీల సాగర్ నీటిని ఇవ్వకుంటే జిల్లాలో దుర్భిక్షం తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది.

పక్షంలో పెద్ద తేడానే...!

జిల్లాలో గడచిన పక్షం రోజుల్లో పెద్దఎత్తున తేడాలు మిగతా 11లో »

- సాగర్ కింద మొత్తం చెరువులు : 291
- చెరువుల సామర్థ్యం : 2291.30 మిలియన్ క్యూబిక్ అడుగులు
- తాగునీరు అందాల్సిన జనం : 12,35,650
- ప్రస్తుతం ఉన్న నీరు : 620 మిలియన్ క్యూబిక్ అడుగులు (ఇప్పుడున్న నీరు కేవలం 5.20 లక్షల మందికి... అదీ అరకొరగా మరో 25 రోజులు మాత్రమే ఇవ్వగలరు.)



అద్దంకి మండలం ధర్మవరంలో చుక్కనీరు లేని చెరువు

వర్షాల ప్రభావం అంతంతే...!

వానలు ఈ వారంలో ఆశాజనకంగానే కురిశాయి. భూములు తడిశాయి. పైర్లకు జీవం వచ్చింది. విత్తుకు ఆశ చిగురించింది. కానీ ప్రాణజలం దిగులు తీరేంతగా కురవలేదు. ఈ కారణంగా జిల్లాలో ఇటు మంచినీటికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సాధారణంగా జూన్, జులై నెలల్లో కురిసే వానతో జిల్లాలో కనీసం 40 టీఎంసీల నీరు చేరాలి. భూగర్భంలో కొంత ఇంకినా వివిధ చెరువులు, కాలువల్లో మిగిలిన నీరు ఉండాల్సి ఉంది. కానీ ఈ ఏడాది వర్షపాతం మొదట్లో ఆశపెంచినా జులై చివరి నుంచి ముంచింది. జూన్, జులై నెలల్లో క్రమం తప్పకుండా వర్షాలు కురిస్తే జిల్లాకు కొంత నీరు లభ్యత ఉండేది. కానీ జులైలో వర్షాభావం, ఆగస్టు మొదటివారంలోను అనావృష్టి కారణంగా నీటి కష్టాలు వచ్చిపడ్డాయి. ఇప్పుడైతే సాగర్ నీరు వదలడం తప్ప జిల్లాకు ప్రత్యామ్నాయం ఏదీ కనిపించడం లేదు.

సర్కారీ భూమికి చెర... పేదలకు ఇళ్లు ఎలా?

- యంత్రాంగానికి పట్టని 236 సర్వే నెంబరు
- మార్కాపురంలో పలువురి చేతుల్లో ప్రభుత్వ భూమి



సాగులో లేని 236 సర్వే నెంబరు భూమి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అందరికీ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తోంది. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఈ పథకం వరం లాంటిదే. పట్టణాల్లో స్థలాభావం కారణంగా జీ ప్లస్ 2 విధానంలో అపార్ట్‌మెంట్లు నిర్మించి పేద వారికి ఇళ్లు కట్టించడమే లక్ష్యం. ఈ క్రమంలో మార్కాపురం పట్టణానికి సంవత్సరం క్రితమే ఈ పథకం కింద 1,020 గృహాలు మంజూరయ్యాయి. లబ్ధిదారుల ఎంపిక కూడా జరిగిపోయింది. కానీ గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వ మిగతా 11లో »



ఒంగోలు నగరంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. 5 గంటల నుంచి ఏడు గంటల వరకూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పలు కాలనీలు జలమయమయ్యాయి. కర్నూలు రోడ్డులో నిలిచిన వర్షపు నీటిలో ఇక్కట్లు పడుతున్న వాహన చోదకులు.



నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు సంబంధించి... పురపాలక శాఖ కమాండ్ కంట్రోల్ ద్వారా గుర్తించిన బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గ్రీన్ స్పాట్లుగా మార్చడంలో గెలాక్సీపురి నూరుశాతం పనితీరుతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు పురపాలక ఉన్నతాధికారుల నుంచి చీమకుర్తి నగర పంచాయతీ అధికారులకు అభినందనలు అందాయి. పట్టణ పరిధిలో అత్యంత అధ్వానంగా ఉన్న 33 ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్)ను గుర్తించి... మూడు నెలల కాలంలో వాటిని సంపూర్ణ పారిశుద్ధ్య ప్రాంతాలు (గ్రీన్‌స్పాట్)గా మార్చడంతో ఈ గుర్తింపు దక్కింది.

- న్యూస్‌టుడే, చీమకుర్తి

పారిశుద్ధ్యంలో ప్రథమం

- బ్లాక్ స్పాట్లన్నీ గ్రీన్ స్పాట్లుగా మార్పు
- చీమకుర్తి నగర పంచాయతీకి ఉన్నతాధికారుల అభినందన

ఎమ్మెన్నార్ ప్రాంగణం ప్రాంతంలో బ్లాక్ స్పాట్‌ను శుభ్రం చేశాక ఇలా... (పాత చిత్రం)

ఇదీ విషయం...

రాజధాని నుంచి వచ్చిన ప్రత్యేక సిబ్బంది... ఆయా నగరాలు, పట్టణాల్లో పర్యటించి అధికంగా చెత్త పోగవుతున్న, వ్యర్థాలు నిలువ చేరి దుర్వాసన వెదజల్లుతున్న, దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించారు. వీటికి బ్లాక్‌స్పాట్లుగా పేరు పెట్టారు. అలా జిల్లా కేంద్రం ఒంగోలు నగర కార్పొరేషన్‌లో 203, మార్కాపురం పురపాలక సంఘంలో 59, కందుకూరులో 93, చీరాలలో 144, చీమకుర్తిలో 33, అద్దంకిలో 88, కనిగిరిలో 79, గిద్దలూరులో 56 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఈ ప్రాంతాలను ప్రతి రోజు శుభ్రం చేసి ఉదయం ఏడు గంటల కల్లా సంబంధిత ఫొటోలను ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఇందుకోసం పురపాలక శాఖ ప్రత్యేకంగా బ్లాక్ స్పాట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (బీఎస్ఎంఎస్) అన్న యాప్‌ను రూపొందించి... దానిని రాజధానిలోని కమాండ్ కంట్రోల్ యూనిట్‌కు అనుసంధానం చేసింది. కమాండ్ కంట్రోల్ యూనిట్‌లో ఈ ఫొటోలను పరిశీలించడంతో పాటు, క్షేత్రస్థాయిలోనూ పలుమార్లు ఆయా బ్లాక్ స్పాట్ ప్రాంతాలకు అధికారులను పరిశీలింపచేశారు. చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలో గుర్తించిన 33 బ్లాక్ స్పాట్ ప్రాంతాలను ప్రతి రోజు శుభ్రం చేస్తూ గ్రీన్‌స్పాట్ ప్రాంతాలుగా మార్చడంలో ఇక్కడి సిబ్బంది విజయవంతమయ్యారు. శతశాతం ఫలితాలతో జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించారు. పురపాలక శాఖ ఉన్నతాధికారుల అభినందనలు అందుకున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించి సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు యంత్రాంగం కృషి చేయాల్సిన అవసరం ఉంది

జిల్లాలో ఆయా ప్రాంతాల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సాధించిన ఫలితాల వివరాలివి...

పట్టణం/నగరం	గుర్తించిన బ్లాక్ స్పాట్లు	గ్రీన్ స్పాట్‌గా మారిన ప్రాంతాలు	ఫలితాల శాతం
ఒంగోలు	203	54	26.6
మార్కాపురం	59	14	23.7
కందుకూరు	93	0	0
చీరాల	144	106	73.6
చీమకుర్తి	33	33	100
కనిగిరి	79	22	27.8
అద్దంకి	88	0	0
గిద్దలూరు	56	33	53



చీమకుర్తి ఎన్జీవోస్ కాలనీలో బ్లాక్ స్పాట్‌గా గుర్తించిన ఓ ప్రాంతం



పొదిలి : శ్రీ చైతన్యలో బాలకృష్ణులు, బుజ్జి గోపికలు



మార్కాపురం విశ్వశాంతి పాఠశాలలో గోపికల వేషధారణలో చిన్నారులు



ఒంగోలు: కేరళ హైస్కూలులో ...

బాలకృష్ణం కలయ సఖి సుందరం...!

'ముద్దుగారే యశోద ముంగిట ముత్యాల్లా'... ఇంటింటా బాలకృష్ణులు మెరిశారు... జన్మాష్టమి వేళ తమ బిడ్డలను కృష్ణుడు, గోపికల వేషాల్లో చూసుకుని తల్లులంతా మురిసిపోయారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పిల్లలకు ఇలా అలంకరణ చేసి ఆనందించారు.



దర్శి: భాష్యం పాఠశాలలో ...



చీమకుర్తి : శ్రీ చైతన్య పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణుడు



చీరాల: కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు భవనశ్రీ, శ్రీవిస్తృత్



ఒంగోలు : గోపికా కృష్ణం..సమ్మోహనం



ఒంగోలు: బ్లూమ్స్ పాఠశాలలో...



మార్టూరు: విద్యానగర్‌లో...

శవమై కనిపించిన గల్లంతైన బాలుడు


బాలుడి మృతదేహం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మునేరులో ఆదివారం గల్లంతైన బాలుడు మృతి చెందాడు. మృతదేహాన్ని సోమవారం ఉదయం వెలికి తీశారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన గుర్రపుశాల ఏడుకొండలు కుమారుడు వెంకట కోటేశ్వరరావు (12) ఆదివారం పెనుగంచిప్రోలు వద్ద మునేరులో గల్లంతైన విషయం తెలిసిందే. నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన బాలుడి కోసం ఆదివారం రాత్రంతా వెతికినా ఆచూకీ తెలియలేదు. రామచంద్రాపురం నుంచి వచ్చిన బంధువులు అంతా అక్కడే ఉండి సోమవారం ఉదయం పోలీసులతో కలిసి గాలించారు. బాలుడు నీటిలో పడిపోయిన స్థలం నుంచి సరిగ్గా కిలోమీటరున్నర దూరంలో చెట్ల వద్ద మృతదేహం కనిపించింది. తల్లిదండ్రులు, బంధువులు ఒక్కసారిగా బోరున విలపించారు. బాగా చదువుకుని ప్రయోజకుడవుతాడని భావించిన తల్లిదండ్రులకు గుండెకోతను మిగిల్చాడని కుటుంబ సభ్యులు విలపించారు. ఎస్సై అవినాష్ పంచనామా చేశారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పెళ్లి ఇంట్లో చోరీ


చిన్నకొత్తపల్లి(అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని చిన్నకొత్తపల్లిలో పెళ్లి ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ ఘటనలో రూ.25వేల నగదు, ఆరు గ్రాముల బంగారం అపహరణకు గురైంది. ఎస్సై ఏ.సుబ్బరాజు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకొత్తపల్లి బీసీ కాలనీకి చెందిన బండారు ఆంజనేయులు కుమారుని వివాహం ఈ నెల 12న అర్ధరాత్రి తిరుమలలో జరిగింది. దీనికి గాను 11వ తేదీ మధ్యాహ్నం నుంచి ఆంజనేయులు కుటుంబసభ్యులు అంతా తిరుమలకు వెళ్లారు. వివాహానంతరం 13న స్వగ్రామం వచ్చారు. ఇంటికి వచ్చి పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఇంటి వెనుక భాగంలో గుండా లోపలకు ప్రవేశించిన దొంగలు బీరువాలో వ్రతం నిర్వహణ కోసం ఉంచిన రూ.25 వేల నగదు, రెండు బుట్టలు, ఉంగరం వెరసి ఆరు గ్రాముల బంగారం దొంగిలించారు. దొంగలు తెలివిగా తలుపుకు మంచం అడ్డం పెట్టి వెళ్లారు. తీరా కుటుంబసభ్యులు వచ్చి చూసే వరకు ఎవరికీ అనుమానం కలగలేదు. పెళ్లి కుమారునికి సంబంధించి ల్యాప్‌ట్యాప్, విలువైన చీరలు అందుబాటులో ఉన్నా వాటిని కదలించలేదు. దీన్ని బట్టి తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని కుటుంబసభ్యులు అనుమానిస్తున్నారు. యజమాని ఆంజనేయులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై ఏ.సుబ్బరాజు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వచ్చారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వానలోనూ కొనసాగుతున్న మౌన పోరాటం


వర్షంలో కూర్చుని ఉన్న మౌనిక, ఆమె తల్లి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: భర్త ఇంటి ఎదుట మౌన పోరాటం చేపట్టిన మౌనిక రెండో రోజైన సోమవారం వర్షంలోనూ కొనసాగించింది. తనకు న్యాయం చేసే వరకు దీక్ష కొనసాగిస్తానని మౌనిక చెప్పింది. భర్త ఆదరించడం లేదని, అత్తామామలు ఇంట్లో నుంచి గెంటేశారంటూ పొన్నలూరు మండలం రావులకొల్లు గ్రామానికి చెందిన పూనాటి మౌనిక ఆదివారం ఉదయం నుంచి పట్టణంలోని కోవూరు రోడ్డు సాయినగర్ 5వ వీధిలో ఉన్న భర్త పూనాటి ప్రవీణ్ ఇంటి ఎదుట మౌనపోరాటం చేస్తోంది. ఈక్రమంలో ఆదివారం రాత్రి మొత్తం భర్త ఇంటి ఎదుట చలిలోనే ఉండి దీక్ష కొనసాగించింది. సోమవారం మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా.. అలాగే కూర్చుని తన పోరాటాన్ని కొనసాగించింది. మౌనిక తల్లి సరసమ్మ ఆమెకు తోడుగా నిలిచింది. ఇంత జరుగుతున్నా పోలీసులు ఆ వైపు కూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.రావమ్మ సంఘటనా స్థలానికి చేరుకుని మౌనికతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంగళవారం నుంచి మౌనిక దీక్షకు మద్దతు తెలుపుతూ పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు.


గోడ కూలి వృద్ధుని దుర్మరణం


ఏలియా మృతదేహం

కనిగిరి, న్యూస్‌టుడే: గోడ కూలి ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలోని చల్లగిరగల ఎస్సీ కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు.. కాలనీకి చెందిన వంగేపురం ఏలియా(62) అనే వృద్ధుడు చర్చి గోడ వద్ద కూర్చుని ఉన్నారు. ఈ సమయంలో అకస్మాత్తుగా గోడ కూలి అతనిపై పడింది. దీంతో ఏలియా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. ఎలియాకు భార్య నవనీతమ్మ, కుమారులు ఉన్నారు.

ట్రక్కులతో రహదారి దిగ్బంధం

• ఇసుక తీసుకెళ్లనివ్వలేదని యజమానుల నిరసన


కూలీల నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ముప్పాళ్ల(పొన్నలూరు), న్యూస్‌టుడే: నది నుంచి ఇసుక తీసుకెళ్లనివ్వడం లేదని ఇద్దరు వ్యక్తులు ముప్పాళ్ల రోడ్డులో ట్రాక్టర్ ట్రక్కులను రహదారికి అడ్డంగా పెట్టి రాకపోకలకు అంతరాయం కలిగించారు. వివరాల్లోకి వెళితే ముత్తరాసుపాలేనికి చెందిన ఇద్దరు ట్రాక్టర్ యజమానులు స్వగ్రామంలో జరిగే సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఇసుకను తెచ్చేందుకు ముప్పాళ్ల పరిధిలోని పాలేరు నదికి వెళ్లారు. ముప్పాళ్ల గ్రామానికి చెందిన కొందరు యువకులు అక్కడికి చేరుకొని ఇక నుంచి నదిలో ఇసుక తీసుకెళ్లేందుకు అంగీకరించేది లేదని అడ్డుకున్నారు. దీంతో ట్రాక్టర్ యజమానులు ముప్పాళ్ల-ముత్తరాసుపాలెం రహదారిలో ట్రక్కులను అడ్డుగా ఉంచి నిరసన వ్యక్తంచేశారు. రాకపోకలు నిలిచిపోవడంతో కొందరు విషయాన్ని పొన్నలూరు పోలీసులకు చేరవేశారు. వారు వస్తున్నారన్న సమాచారంతో ట్రాక్టర్ యజమానులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఏఎస్సై వెంకటరావు పలువురు కానిస్టేబుళ్లతో సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న కూలీల ద్వారా వివరాలు సేకరించారు. ట్రక్కులను పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ట్రాక్టర్ యజమానులకు పిలిపించి హెచ్చరించి వదిలేసినట్లు పోలీసులు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి


బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను విచారిస్తున్న ఒంగోలు డీఎస్పీ, సింగరాయకొండ సి.ఐ తదితరులు

కె.ఉప్పలపాడు(కొండపి), న్యూస్‌టుడే: మండలంలోని కె.ఉప్పలపాడులో 18-04-2017న జరిగిన హత్యాయత్నం సంఘటనలో గాయపడిన దావులూరి బ్రహ్మయ్య(62) సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఒంగోలు డీఎస్పీ, సింగరాయకొండ సీఐ తదితరులు పరామర్శించి వివరాలు సేకరించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బ్రహ్మయ్యను దావులూరి నర్సయ్య అనే వ్యక్తి కత్తితో పొడిచి హత్యయత్నం చేశాడు. ఈ కేసులో నర్సయ్యను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అతను ప్రస్తుతం జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. అయితే ఇంటి వద్దనే చికిత్స పొందుతున్న బ్రహ్మయ్య గాయానికి ఇన్‌ఫెక్షన్ అయి పరిస్థితి విషమించి సోమవారం మృతిచెందారు.

ఈ యువకుడిని గుర్తించండి


చికిత్స పొందుతున్న గుర్తుతెలియని యువకుడు

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: గుర్తు తెలియని ఓ యువకుడు గుంటూరు సర్వజనాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈనెల 8వ తేదీన గురిజేపల్లిలో మొదటి అంతస్తు పైనుంచి కిందపడి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని ఇద్దరు వ్యక్తులు గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం కాలిన గాయాల విభాగంలో చికిత్స పొందుతున్నాడు. అతనికి సుమారు 30 ఏళ్ల వయసు, ఉంటుందని, పేరు అమర్‌రాకేష్‌గా గుర్తించినట్లు అవుట్ పోస్ట్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ కుమార్ సోమవారం తెలిపారు. బాధితుడు ఆపస్మారక స్థితిలో ఉన్నాడని చిరునామా చెప్పలేకపోతున్నాడన్నారు. గురిజేపల్లి అని చెప్పడంతో ఆ దిశగా విచారణ చేపట్టగా ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, సంతమాగులూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసులకు బాధితుని చిత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించామని అన్నారు. అక్కడి పోలీసులు ఆ ఛాయ చిత్రంతో వాకబు చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు అతన్ని ఎవరైనా గుర్తిస్తే 8519835949 చరవాణికి సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ


సంఘటనా స్థలంలో క్షతగాత్రులు వినయ్, బ్రహ్మయ్య


ప్రమాదంలో దెబ్బతిన్న ద్విచక్ర వాహనం


క్షతగాత్రుడు ఇంటూరి వీరనారాయణ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారుడి అతివేగం, ఎదురుగా వెళ్తున్న ఆటోను అధిగమించబోయే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని కేపీ రహదారిలో బొంతవారిపాలెం బస్టాండ్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోకూరు గ్రామానికి చెందిన పర్రె వినయ్, బ్రహ్మయ్యలు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మార్గమధ్యంలో ఎదురుగా వెళ్తున్న ఆటోను అధిగమించేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో బడేవారిపాలెం గ్రామానికి చెందిన ఇంటూరి వీరనారాయణ, సతీమణి సులోచన, కుమారుడు సురేంద్రలతో కలిసి కందుకూరు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఆటోను అధిగమించే ప్రయత్నంలో ఎదురుగా వస్తోన్న ద్విచక్ర వాహనాన్ని వినయ్, బ్రహ్మయ్యలు వేగంగా ఢీకొట్టారు. దీంతో వీరనారాయణకు తీవ్ర గాయాలవ్వగా, సులోచన, సురేంద్రలకు స్వల్ప గాయాలయ్యాయి. వినయ్ కాలు విరిగగా, బ్రహ్మయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఒంగోలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి


యానాదయ్య మృతదేహం

పామూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పామూరులో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని కందులవారిపల్లి గ్రామానికి చెందిన యారవ యానాదయ్య(55) నెల్లూరు జిల్లా కాంచెరువులో బంధువుల ఇంటిలోని శుభకార్యానికి వెళ్లి తిరిగి కందులవారిపల్లికి వస్తున్నారు. ఈ సమయంలో పామూరు ఇరువూరు రోడ్డులోని పైపుల ఫ్యాక్టరీ వద్ద వాహనం అదుపు తప్పడంతో కిందపడ్డారు. తీవ్ర గాయాలు కావడంతో యానాదయ్య అక్కడిక్కడే మృతిచెందారు. యానాదయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతని మృతికి ఎమ్మెల్యే కదిరి బాబూరావు, ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, కోటపాటి జనార్దన్ సంతాపం తెలిపారు.

రైలు ప్రమాదంలో యువకుడు...

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: రైలు ప్రమాదంలో గుర్తుతెలియని యువకుడు మృతిచెందిన సంఘటన స్టూవర్టుపురంలో చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. బాపట్ల మండలం స్టూవర్టుపురం రైల్వే స్టేషన్ సమీపంలో ఓ యువకుడి మృతదేహం పడి ఉంది. అతని వయస్సు సుమారు 25 సంవత్సరాలు ఉంటుంది. జీన్స్ ప్యాంటు, టీ షర్టు ధరించి ఉన్నాడు. ఇతని చేతిపై అమ్మ అని పచ్చబొట్టు ఉంది. ఈ మేరకు మృతదేహాన్ని చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. ఇతను ఆత్మహత్య చేసుకున్నాడా, లేక ప్రమాదవశాత్తూ మృతి చెందాడా అన్నది తెలియరాలేదు. జీఆర్పీ ఎస్సై రామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గిద్దలూరు

నేడు రాచర్లలో డిజిటల్ తరగతి గది ప్రారంభం

రాచర్ల, న్యూస్‌టుడే : రాచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డిజిటల్ తరగతి గది ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు డి.రమణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. మండలస్థాయి ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

17 నుంచి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

నాగులరవం (అర్థవీడు) : నాగులవరం నరవ సాయిబాబా మందిరంలో షిర్డీ సాయిబాబా, దత్తాత్రేయ, మహాగణపతి, నందీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈనెల 16 నుంచి 18 వరకు మూడు రోజులపాటు తిరునాళ్ల నిర్వహిస్తామని ఆలయకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు చెప్పారు. 17న రాష్ట్రస్థాయి పాలపండ్ల విభాగంలో ఆరుపండ్ల సైజు ఎడ్లతో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నారు.


బేస్తవారపేట : ఉట్టికొట్టేందుకు వెళుతున్న చిన్ని కృష్ణుని వేషధారి


బేస్తవారపేట : నృత్యం చేస్తున్న గోపికలు, కృష్ణుడు


కంభం : అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల వేషధారణ

ఆనందోత్సాహాలతో కృష్ణాష్టమి వేడుకలు

అక్కపల్లి (బేస్తవారపేట), న్యూస్‌టుడే : గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. త్రిలోక పుణ్యక్షేత్రంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని శ్రీకృష్ణునికి, పాత వెంకటేశ్వర సినిమా హాలు సమీప గీతా మందిరంలోనూ ప్రత్యేక పూజలు చేశారు. అక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. చిన్నారి కృష్ణులు ఉట్టి కొట్టారు. శ్రీకృష్ణుని పాటలకు నృత్యాలు ప్రదర్శించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయుడు మేకల రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయనులు ఉమామహేశ్వరి, పద్మావతి, గురవయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం : గిద్దలూరు నగరపంచాయతీ రాచర్ల రహదారిలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు చేశారు. ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అరుణ్‌కుమార్ దంపతులు ఇందులో పాల్గొన్నారు. భగవద్గీత సంపూర్ణ పారాయణం నిర్వహించారు.

సంజీవరెడ్డినగర్ (గిద్దలూరు పట్టణం) : గిద్దలూరు నగరపంచాయతీ సంజీవరెడ్డినగర్‌లోని గీతాజంలి పాఠశాలలో సోమవారం ఉదయం విద్యార్థినీ విద్యార్థులు గోపిక, కృష్ణుని వేషధారణల్లో ఆకట్టుకున్నారు. బృందావనం గానానికి చిన్నారులు నృత్యాలు చేసి అలరించారు.

కంభం : అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు బాలకృష్ణుడు, సత్యభామ, గోపికల వేషధారణలు వేయించారు. వారికి బహుమతులు అందించారు. వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

గౌతవరం, గంగంపల్లి (రాచర్ల) : గౌతవరం సమీప నామానందాశ్రమంలోని శ్రీకృష్ణ మందిరంలో ఆధ్యాత్మిక గురువు నామానంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. స్వామికి అభిషేకం చేశారు. మనిషిలో మార్పునకు ధ్యానసాధన చేయాలని, దీని ద్వారా మానసిక ప్రశాంతత, సహనం ఏర్పడుతుందన్నారు. భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. గంగంపల్లిలో ఇరువర్గాలు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించాయి. ముందస్తు చర్యగా పోలీసులు బందోబస్తు పాటించారు. మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు శ్రీకృష్ణ మందిరంలో కేక్ కోశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనుములవీడు ఎంపీటీసీ సభ్యుడు చప్పిడి శ్రీనివాసులు, అల్లం శేఖర్, జి.శేఖర్, పుల్లారెడ్డి, గ్రామపెద్దలు పేరుబోయిన రంగయ్య, తదితరులు పాల్గొన్నారు. స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక భజనలు చేశారు. అన్న ప్రసాద వితరణ చేశారు.


గిద్దలూరు పట్టణం : కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు


కంభం : ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీకృష్ణుడికి పూజలు


రాచర్ల : శ్రీకృష్ణభగవానునికి పూజలు

కాల్వపల్లి (రాచర్ల) : మండలంలోని 6 గ్రామాలలో శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా గోపూజ నిర్వహించారు. సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డిపల్లి, ఒద్దులవాగుపల్లి, అనుములవీడు, కాల్వపల్లి, రాచర్ల, జేపీచెరువు గ్రామాల్లో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం గోపూజ చేశారు. సమరసత సంస్థ మండల ధర్మప్రచారక్ నాగార్జున రెడ్డి, డి.భూపాల్, రెడ్డి సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటరంగారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిన్నరంగారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.


గిద్దలూరు పట్టణం : నృత్యం చేస్తున్న చిన్నారులు


కంభం : ఆలయం వద్ద కోలాట ప్రదర్శన


రాచర్ల : గంగంపల్లి శ్రీకృష్ణమందిరంలో కేక్ కోస్తున్న రాంబాబు

బ్యాంకులకు వరుస సెలవులతో కష్టాలు

కొమరోలు, న్యూస్‌టుడే : బ్యాంకులకు శనివారం నుంచి మంగళవారం వరకు నాలుగు రోజుల పాటు వరుస సెలవులు రావడం, వాటికి సంబంధించిన ఏటీఎంలు మూసేయడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. నగదు కొరతతో బ్యాంకుల్లో పనివేళల్లోనే రూ.20వేలకు మించి నగదు ఇవ్వడంలేదు. ఇతర వేళల్లో ఏటీఎంలకు వెళితే వాటిలో నగదు ఉండటం లేదు. వరుస సెలవులు ఉండగా బ్యాంకర్లు ఏటీఎంలను శుక్రవారం రాత్రే మూసేశారు. ఆస్పత్రులు లాంటి అత్యవసరాలకు నగదు అవసరమైన వారు ఇబ్బందులు పడ్డారు.

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలలు స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబయ్యాయి. సోమవారం సెలవు అయినా సిబ్బంది ముస్తాబు చేశారు. పరిసరాలను పరిశుభ్రం చేసి రంగులు వేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ ప్రదేశంలో మూడు రంగులను వేశారు. ఒంగోలులో జరిగే పెరేడ్‌లో పాల్గొనేందుకు స్థానిక వాసవి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఆటలపోటీల విజేతలకు మంగళవారం పతాకావిష్కరణ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నారు.

దళితులపై దాడులకు నిరసన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో దళితులపై దాడులు జరగడంపై షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు నిరసన వ్యక్తం చేశారు. ఈ దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన సోమవారం గిద్దలూరు నగరపంచాయతీ ఎన్‌జీవో హోమ్‌లో నిర్వహించిన నియోజకవర్గ షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ప్రకాశం జిల్లాలోని దేవరపల్లి దళితుల భూముల్లో అగ్రవర్ణాలు చెరువు తవ్వించడం తగదన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిద్దలూరు అధ్యక్షుడు మోతుకూరి నెమిలిగుండం, ఉపాధ్యక్షుడు బండారి విజయభాస్కర్, అమడాల సామేలు, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు మేలు

అర్థవీడు, న్యూస్‌టుడే : చిరుధాన్యాలు సాగుచేసి రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని సేఫ్ చేతన నెట్‌వర్క్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త పుల్లన్న అన్నారు. సోమవారం మొహిద్దీన్‌పురంలో వీటి సాగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రైతులను ఈ మేర చైతన్యం చేయాలని అన్నారు. అనంతరం రైతులు సాగు చేసిన ఈ పంటలను పరిశీలించారు. రైతులు వాణిజ్య పంటల సాగు తగ్గించి వీటిపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



మొహిద్దీన్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు, రైతులు

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర- లై, నటరాజ్- జయ జానకి నాయక, కృష్ణ- నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస- ఫిదా,. కంభం: వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి, స్టార్ : లై , విక్టరీ : జయ జానకి నాయక, బేస్తవారపేట: కళ్యాణి - జయ జానకి నాయక, ఊర్వశి - నేనే రాజు నేనే మంత్రి

మార్కెట్ ధరలు

టమోటా-50, పచ్చిమిర్చి-45, దొండకాయలు-25, బంగాళ దుంపలు-30, బెండ-30, బీట్‌రూట్-50, కాకర-70, క్యాబేజి-30, వంకాయలు-35, అల్లం-70

కొత్త కోర్సులు మంజూరు

కంభం, న్యూస్‌టుడే : స్థానిక వాసవీ పీజీ కళాశాలకు నూతనంగా ఎంఎస్సీ గణితం, ఎంకాం కోర్సులు మంజూరైనట్లు కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం తెలిపారు.

పెట్టుబడి రాయితీ మంజూరు పత్రాల పంపిణీ

బేస్తవారపేట, న్యూస్‌టుడే : రైతులు వాతావరణ పరిస్థితులను అంచనా వేసుకుని అందుకు తగ్గట్టుగా స్వల్పకాలిక పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి కృష్ణవేణి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయం వద్ద సోమవారం రైతులకు పెట్టుబడి రాయితీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. సజ్జ, జొన్న, కొర్ర, ఒరిగ వంటి పంటలు సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం వస్తుందన్నారు. మండలంలో 3,278 మంది రైతులకు పంట నష్టం పెట్టుబడి రాయితీని వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఏఈవోలు, ఎంపీఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'అమ్మ ఒడి'

కొమరోలు, న్యూస్‌టుడే : కొమరోలు మండల పాఠశాలల్లో ఈనెల 15 నుంచి 22 వరకు అమ్మ ఒడి కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విధిగా నిర్వహించాలని ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు తెలిపారు. 15న ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు తెలియచేసి అయిదేళ్ల వయస్సు గల విద్యార్థులను గుర్తించాలన్నారు. 17న ఎస్ఎంసీ సమావేశం నిర్వహించాలని చెప్పారు. 18నుంచి 20 వరకు విద్యార్థులు బడిలో చేరేందుకు ప్రవేశపత్రాలు నమోదు చేయాలని, ఈ ప్రాధాన్యాన్ని వివరిస్తూ గ్రామాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 21న బాలికలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను (సీడబ్ల్యుఎస్ఎన్) నమోదు చేయాలని, 22న బడిలో చేరిన విద్యార్థులకు అభినందన సభ, బడిలో అమ్మ ఒడి పండుగ నిర్వహించాలని చెప్పారు. తద్వారా బడిలో పిల్లలు, ఉపాధ్యాయులు అధికంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.

అదుపు తప్పిన ద్విచక్రవాహనం
ఇద్దరికి గాయాలు


క్షతగాత్రులు నాగేశ్వరరావు, రామకృష్ణ

కంభం, న్యూస్‌టుడే : స్థానిక సీఎల్ఆర్ పాఠశాల వద్ద సోమవారం రాత్రి ద్విచక్రవాహనం అదుపు తప్పిన ప్రమాదంలో రాచర్ల మండలం ఆకవీడుకు చెందిన రామకృష్ణ, నాగేశ్వరరావు గాయపడ్డారు. మార్కాపురం నుంచి ఆకవీడుకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కంభం ఎస్సై రామానాయక్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తన వాహనంలో తీసుకెళ్లి కంభం వైద్యశాలలో చేర్పించారు. డాక్టర్ రంగారావు వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. తల, ముఖం, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. క్షతగాత్రుల పూర్తి వివరాలను ఎస్సై నమోదు చేసుకున్నారు.



భద్రతా చర్యలు మొక్కుబడి సమావేశాలకే పరిమితం

ప్రాణాలు... ప్రమాణాలు గాలికి...

☛ ఎక్కడా అమలు కాని భద్రతా చర్యలు

☛ కన్నెత్తైనా చూడని అధికారులు

పొట్టకూటి కోసం పనికి వెళితే ప్రాణమే పోతోంది. ప్రమాదమని తెలిసినా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనులు చేస్తున్నారు. క్వారీల్లో పనిచేసే కార్మికులకు కనీస రక్షణ కరువైంది. కొందరి స్వార్థం వల్ల కార్మికులు మృత్యువాత పడుతున్నారు. మరికొందరు కాళ్లు, చేతులు లేకుండా దివ్యాంగులుగా మారుతున్నారు. నిబంధనలకు నీళ్లొదిలి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ క్వారీల్లో పనులు చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గత రెండేళ్ల నుంచి వర్షం సక్రమంగా కురవక పోవటంతో అద్దంకి నియోజక వర్గంలో కరవు ఛాయలు అలుముకున్నాయి. నిన్న మొన్నటి వరకు వందల బస్తాలు వడ్లు పండించిన రైతులు నేడు రోజువారీ కూలీలుగా మారిపోతున్నారు. గ్రానైట్ కర్మాగారాల్లో విధులు నిర్వహిస్తున్నారు. కళ్ల ముందే ప్రమాదాలు జరుగుతున్నా తప్పటం లేదని పలువు కూలీలు పేర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, బల్లికురవ.



సోమవారం గ్రానైట్ క్వారీలో ఎలాంటి రక్షణ కవచాలు లేకుండానే పనిచేస్తున్న కూలీలు

'పగటి పూట మాత్రమే క్వారీల్లో పనులకు అనుమతి ఉన్నందున ఆ సమయంలో మాత్రమే పనులు నిర్వహించాలి. కార్మికులకు ప్రమాదాలు జరగకుండా మేట్లు, క్వారీ సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు పాటించాలి. ప్రమాదాల నివారణే ధ్యేయంగా క్వారీ యజమానులు పనులు నిర్వహించాలి'. డీడీఎంఎస్ నీరజ్‌కుమార్ చెప్పిన మాటలివి.

మొక్కుబడిగా భద్రతా వారోత్సవాలు

ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కార్మికులకు బద్రత గురించి అవగాహన తెలిపేందుకు వారం రోజులు నుండి ప్రతీ క్వారీల్లో భద్రతా వారోత్సవాలను అధికారకంగా నిర్వహించారు. ఆవారోత్సవాలు ముగిసిన మూడవరోజు సంతమాగులూరు మండలం గురిజేపల్లి గ్రామానికి చెందిన యువకుడు మృత్యువాత పడటంతో క్వారీ నిర్వహకులు ఆందోళనకు గురైయ్యారు. భద్రత వారోత్సవాల పేరుతో క్వారీలల్లో ఆసమయంలో పనులు సక్రమంగా నిర్వహించకుండా కేవలం రక్షణ కొరకు వినియోగించే వస్తువులను అలంకార ప్రాయంగా కార్మికులకు వినియోగించి అధికారుల నుండి మన్నలు పొందారు క్వారీ నిర్వహకులు. భద్రతపై సరైన అవగాహన లేకపోవటం మూలంగా అధికమంది కూలీలు ప్రమాదాల బారిన పడుతున్నదాంట్లో ఎలాంటి సందేహం లేదు.

కనిపించని ప్రథమ చికిత్సలు

క్వారీల్లో గాయపడిన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించేందుకు ఏ ఒక్క క్వారీల్లో ప్రథమ చికిత్స అందుబాటులో ఉండదు అంటే పరిస్థితి ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చిన్న గాయానికైనాసరే వెంటనే బల్లికురవ, చెన్నుపల్లి, కొండాయపాలెం గ్రామాల్లో ఉన్న ఆర్‌ఎంపీల వద్దకు వెళుతుంటారు. ఇటీవల నిర్వహించిన భద్రతా వారోత్సవాల సమయంలో ఏ ఒక్క అధికారి ప్రథమ చికిత్స గురించి వివరించిన ధాఖలాలు లేవంటే అధికారుల పరిధి ఎలాంటిదో నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

కార్మికుని ఉసురు తీసిన యంత్ర భూతం

◗ పొక్లెయిన్ ఆపరేటర్ మృతి

గురిజేపల్లి (సంతమాగులూరు), న్యూస్‌టుడే: గ్రానైట్ గనిలో యంత్ర భూతం ఒక కార్మికుని ఉసురు తీసింది. ఈ సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబానికి ఆధారమైన కొడుకు అర్ధంతరంగా తనువు చాలించడంతో కన్న తల్లి, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సంతమాగులూరు ఇన్‌ఛార్జి ఎస్సై కె.అనూక్ వెల్లడించిన వివరాల ప్రకారం... గురిజేపల్లి మనో గ్రానైట్ గనిలో స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన చిరుగూరి ఏసుబాబు (22) పొక్లెయిన్ ఆపరేటర్‌గా ఏసుబాబు పని చేస్తున్నాడు. గనిలో తవ్వి తీసిన భారీ గ్రానైట్ రాయిని డెర్రిక్ యంత్రం ద్వారా పైకి లాగే సమయంలో అది ప్రమాదవశాత్తు విరిగిపోయింది. దీంతో భారీ బండ రాయితోపాటు డెర్రిక్ యంత్రం శకలాలు పొక్లెయిన్‌పై పడ్డాయి. దీంతో ఏసుబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని గని పైభాగంలోకి తీసుకొచ్చారు. ప్రమాద వార్త తెలియగానే తల్లి కృపమ్మ, కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. మృతుని తండ్రి కోటేశ్వరరావు గతంలో చనిపోయారు. తల్లితోపాటు ఇద్దరు అక్కల బాధ్యత ఏసుబాబు చూస్తున్నాడు. ఇంతలో ప్రమాదం జరగడంతో వారు గుండెలవిసేలా రోదించారు. దీంతో ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. వీఆర్‌ఏ సైదావలి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై చెప్పారు. అద్దంకి సీఐ హైమారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



పొక్లెయిన్ ఆపరేటర్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి కృపమ్మ, బంధువులు



విరిగిపోయిన యంత్రం ఇనుప చట్రం

ఇటీవల సంభవించిన ప్రమాదాలివీ..

❖ మే నెలల్లో బల్లికురవ మండలం కొప్పరపాలెం గ్రామానికి చెందిన ఇస్సాకు అనే యువకుడు తెల్లవారు జామున క్వారీలో జాకీ పనులు నిర్వహిస్తున్న సమయంతో ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలైయ్యాయి. అప్పటి నుంచి నేటి వరకు అతను మంచానికే పరిమితమయ్యాడు.

❖ మూడు నెలల క్రితం మల్లాయపాలెం ఈర్లకొండ వద్ద ఉన్న గ్రానైట్ కార్మాగారంలో ప్రమాదవశాత్తు రాయి జారి పడి ముగ్గురు మృతి చెందారు. అందులో పదేళ్ల బాలుడు ఉండటం గమనార్హం.

❖ ఫిబ్రవరి నెలల్లో మల్లాయపాలెం ఈర్లకొండ వద్ద ఉన్న గ్రానైట్ కర్మాగారంలో డంపర్ బోల్తా పడటంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.

❖ గతేడాది సెప్టెంబర్ నెలలో కొండాయపాలెం గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడు క్వారీలో పేలుళ్ల సమయంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆరునెలల చికిత్స అనంతరం అదే క్వారీల్లో కేవలం స్వీపర్‌గా పనులు చేసుకుంటూ జీవితాన్ని వెళ్లదీస్తున్నాడు.

పొదిలిలో రెండు ఇళ్లలో చోరీ

● రూ.2.50 లక్షల నగదు, బంగారు ఆభరణాల అపహరణ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో ఆదివారం రాత్రి రెండు ఇళ్లలో చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని నిర్మలాకాన్వెంట్ పాఠశాల వీధిలోని గుంటకల్లు లక్ష్మణరావు ఆదివారం మధ్యాహ్నం కుటుంబసభ్యులతో కలిసి ఓ వివాహ వేడుక నిమిత్తం విజయవాడ వెళ్లారు. సోమవారం మధ్యాహ్నం... ఆ ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని పక్కింటి వారు గమనించి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూసేసరికి ఇంట్లో బీరువా పగులగొట్టి ఉంది. అన్ని అలమరలు, దుస్తులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. బీరువాలో రూ.2.50 లక్షల నగదు, పిల్లలకు చెందిన అయిదు ఉంగరాలు, రెండు బంగారు చైన్లు, కాళ్ల పట్టీలు, రెండు జతల కమ్మలు పోయినట్లు గుర్తించారు. ఇంట్లోని దేవుని గదిలోకి వెళ్లకపోవడంతో అందులో ఉన్న కొద్ది నగదు మాత్రం మిగిలింది. లక్ష్మణరావు సమాచారం మేరకు ఎస్సై ఎస్. సుబ్బారావు సిబ్బందితో సహా సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

◗ విశ్వనాథపురం రెండో లైనులోను దరిశి ఆదినారాయణ ఇంట్లో దొంగలు పడి బీరువా పగులగొట్టారు. ఇళ్లంతా వెతికిన ఆనవాళ్లు ఉన్నాయి. ఆదినారాయణ దంపతులు... అమెరికాలో ఉన్న వారి కుమార్తె దగ్గరకు వెళ్లారు. ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పక్క ఇంటి వారి ద్వారా విషయం తెలుసుకున్న ఆదినారాయణ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సుబ్బారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీమ్ వేలిముద్రలు సేకరించింది. రెండు చోట్లా దొంగలు ఇంటి తాళాలను పగులగొట్టి లోపలికి వెళ్లిన ఆనవాళ్లు ఉన్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



విశ్వనాథపురం రెండో లైనులోని ఇంట్లో బీరువాను పగలగొట్టిన దృశ్యం



నిర్మలా కాన్వెంట్ వీధిలో చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్సై సుబ్బారావు

ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ అపహరణ, దాడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మాట్లాడుకుందామని ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌ను ఇంటి నుంచి పిలుచుకుని వెళ్లి, ఆటోలో నగర శివారు ప్రాంతానికి తీసుకువెళ్లి అతడిపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటన ఒంగోలులో ఆదివారం రాత్ర జరిగింది. విజయవాడలో ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఒకరు స్థానిక కర్నూలు రోడ్డు ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో కొందరితో అతడికి విభేదాలు ఉన్నాయి. ఆర్థికపరమైన వ్యవహారాల నేపథ్యంలో ఇతను ఒకరికి మద్దతుగా నిలిచాడు. దీంతో ప్రత్యర్థి వర్గం ఆగ్రహించింది. మాట్లాడుకుందాం రమ్మని ఆదివారం రాత్రి అతడిని ఇంటి నుంచి బయటకు తీసుకువెళ్లారు. టాటా మేజిక్ ఆటోలో దక్షిణ బైపాస్ ప్రాంతంలోకి సంఘమిత్ర ఆసుపత్రి సమీపంలోని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి.. 'మా ఆర్థిక లావాదేవీల్లో తలదూర్చడానికి నువ్వెవరు , నువ్వు పోలీసువైతే మాకేమైనా గొప్పా అంటూ అతడిపై దాడి చేసి కొట్టారు. వారి బారి నుంచి తప్పించుకున్న బాధితుడు ఇంటికి చేరుకుని.. కుటుంబీకులకు విషయం చెప్పడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌లో చేర్చారు. ఈ ఉదంతంపై బాధితుడు తొలుత పోలీసులకు ఫిర్యాదు చేసినా.. ఆ తర్వాత మధ్యవర్తుల ఒత్తిడితో రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. కాటూరివారిపాలెంలో సమీపంలో సోమవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... పొదిలి మండలం ఆముదాలపల్లికి చెందిన అంకిరెడ్డి, శివబాలకోటిరెడ్డి ద్విచక్ర వాహనంపై పొదిలి నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. సంతనూతలపాడు మండలం గంగవరానికి చెందిన పోలయ్య, బాలకోటయ్య పొదిలి నుంచి సంతనూతలపాడు వెళ్తున్నారు. కాటూరివారిపాలెం ఎర్రవాగు సమీపంలో ఒకే క్రమంలో వెళ్తున్న వీరి వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్నాయి. అంతా కింద పడిపోవడంతో గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్నవారి సమాచారం మేరకు 108 సిబ్బంది క్షతగాత్రులను పొదిలి సామాజిక వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు చక్రవర్తి... అంకిరెడ్డి, శివబాలకోటిరెడ్డికి తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తీసుకువెళ్లాలని సూచించారు. పోలయ్యకు మామూలు గాయాలయ్యాయి.





క్షతగాత్రులు అంకిరెడ్డి, శివ ఓబులరెడ్డి, పోలయ్య

నీరొస్తే ఆ మూడు వనరులకూ గండమే

గుండ్లకమ్మపై గుండ్ల బ్రహ్మేశ్వర జలాశయం కింద ఆకవీడు, ఆరవీడుకోట, కొత్తూరు, అచ్చంపేట, చోళ్లవీడు తదితర అయిదు గ్రామాల్లోని మూడు జలవనరుల్లో నీరు నిలిచే పరిస్థితి లేదు. మొత్తం మూడు చెరువుల గర్భం 105 ఎకరాలు కాగా, ప్రత్యక్ష ఆయకట్టు 148 ఎకరాల ఉంది. బోరుబావుల కింద మరో 2150 పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయి. రెండేళ్లుగా ఈ చెరువులకు నీరు రాలేదు. ఈ ఏడాది మూడోసారి నీరు రాగా రంగయ్య నాయుడు చెరువు కాల్వ కట్ట తెగిపోయి దిగువకు నీరు పోతోంది. ఈ అయిదు గ్రామాల కాలువకు నీరు మళ్లి, భూగర్భ జలమట్టం పెరిగితే సుమారు 2,298 ఎకరాలసాగుకు, 80 రక్షిత మంచినీటి పథకాల్లో 600 బోర్లకు ప్రయోజనం కలగనుంది. 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.


- మరమ్మతులు చేస్తే 2,298 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం
- అయిదు గ్రామాల రైతుల ఎదురుచూపులు


రంధ్రం పడిన ఎరుగుడుదిన్నె చెరువుకట్ట

ఆకవీడు, అచ్చంపేట (రాచర్ల) న్యూస్‌టుడే :

నల్లమలలో వానలు పడగా ఈ ఏడాది ఇప్పటికే మూడుసార్లు గుండ్లకమ్మకు నీరొచ్చింది. రెండుసార్లు గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం మట్టంలోనే ఇంకిపోగా, ఇటీవల బయటకు నీరొచ్చింది. ఈ సమయంలో జలాశయం కింద ఉన్న రంగయ్యనాయుడు చెరువుకు నీరు చేరే కాలువ కట్టకు మూడు చోట్ల గండ్లు పడగా రైతులు సొంత ఖర్చుతో పూడ్చుకోవడం తెలిసిందే. గుండ్లకమ్మ వాగులోని ఈ నీటి ఒత్తిడికే ఇసుక, రాళ్లతో ఏర్పాటు చేసిన కట్ట తెగిపోయింది. ఈ నీరంతా దిగువకు పోతోంది. దీంతో ఆదివారం సాయంత్రం పనులను ఆపేశారు. ఈ నీరు కొంతమేర ఎరుగుడుదిన్నె చెరువుకు చేరినా తూములు లీకేజీతో మిగిలినది వృథాగా పోయింది. కొంత భూమిలో ఇంకింది. ఈ నేపథ్యంలో ఈ అయిదు గ్రామాలకు సంబంధించిన ఆకవీడు ఎరుగుడుదిన్నె చెరువు, ఆకవీడు దొడ్డేటి చెరువు, అచ్చంపేట ఉప్పర్లపల్లి వాని కుంట ఎలా ఉన్నాయో 'న్యూస్‌టుడే' పరిశీలించింది. ఇప్పుడు మరోసారి నల్లమల అడవుల్లో వానల కారణంగా నీరొచ్చినా, ప్రస్తుతం జలాశయంలో ఉన్న నీటి ప్రవాహం దిగువకు రావడం కొనసాగినా మూడు చెరువుల్లో నీరు నిలిచే పరిస్థితి లేదు. ఈ మూడు వనరుల కట్టలు బలహీనంగా ఉన్నాయి. తూములు పాడై నీరు వృథాగా పోతోంది.

910 ఎకరాల సాగుకు ఆయువు



దొడ్డేటి చెరువు కట్టపై పెరిగిన కంపచెట్లు

దొడ్డేటి చెరువు గర్భం విస్తీర్ణం సుమారు 50 ఎకరాలు. ఆయకట్టు 60 ఎకరాలు. పరిసరాల్లో సుమారు 130 వ్యవసాయ బోర్ల కింద సుమారు 850 ఎకరాలు సాగు చేసుకోవచ్చు. చెరువులో నీరు నిల్వ ఉంటే అచ్చంపేట, చోళ్లవీడు గ్రామాల రక్షిత మంచినీటి పథకాల్లో నీటికి ఢోకా ఉండదు. చెరువు కట్టపై కంపచెట్లు పెరిగాయి. మూడు తూములు ఉండగా దక్షిణం వైపు తూము పూర్తిగా శిథిలమైంది. చెరువుకు నీరు చేరినా ఈ తూము నుంచి బయటకు పోతోంది. తిరిగి గుండ్లకమ్మకు చేరుతుంది. మరో తూముకు ఏర్పాటు చేసినా సిమెంట్ దిమ్మె పగిలిపోయింది. తూము గడియ విరిగి పడిపోయింది. సిమెంట్ తూము లోపల కొంత భాగం పగిలిపోయింది.

రూ. 20 లక్షలతో మరమ్మతులకు ప్రతిపాదనలు

ఎరుగుడుదిన్నె చెరువు, దొడ్డేటి చెరువుల కట్టల పటిష్టం, తూముల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. రూ. 20 లక్షల అంచనాలతో ఉన్నతాధికారులకు సమర్పించాం. నిధులొస్తే పనులు చేపడతాం.

- వెంకటేశ్వర్లు, డీఈ, సాగునీటి పారుదల శాఖ



అచ్చంపేట ఉప్పర్లపల్లి వానికుంట :

గర్భం విస్తీర్ణం సుమారు 5 ఎకరాలు. ఆయకట్టు 28 ఎకరాలు. 50 డీప్ బోర్ల కింద 300 ఎకరాల సాగుకు ప్రయోజనం కలుగుతుంది.

రెండు తూములు శిథిలం


పూడ్చివేసిన ఎరుగుడుదిన్నె చెరువు తూము

ఆకవీడు ఎరుగుడుదిన్నె చెరువు గర్భం విస్తీర్ణం సుమారు 50 ఎకరాలు. మూడు చోట్ల రంధ్రాలు పడ్డాయి. చెరువు తూములు రెండూ పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ తూములను పూడ్చివేసినా నీరు నిలవడం లేదు. వృథాగా బయటకు పోతోంది. చెరువు కింద 60 ఎకరాల ప్రత్యక్ష ఆయకట్టు ఉండగా గ్రామంలో 40 రక్షిత మంచినీటి బోర్లలో భూగర్భ జలమట్టానికి ఈ చెరువే ఆధారం. పరిసరాల్లోని 200 వ్యవసాయ బోరు బావుల కింద వెయ్యి ఎకరాల పరోక్ష ఆయకట్టు ఉంది. 750 ఎకరాల్లో వాణిజ్య పంటలు, 250 ఎకరాల్లో పండ్లతోటల సాగుకు అనుకూలం.

ఆరేళ్లుగా వరి పండలేదు



గత ఆరేళ్లుగా ఎరుగుడుదిన్నె చెరువు కింద వరి పండటం లేదు. రెండేళ్ల నుంచి వాణిజ్య పంటలు వేస్తున్నాం. భూగర్భజలమట్టం అడుగంటడంతో మెట్ట పంటలకే పరిమితం అయ్యాం. వర్షాభావంతో మొత్తం పెట్టుబడులు నష్టపోతున్నాం. **-బాలమ్మ, మహిళా రైతు**

చెరువులకు మరమ్మతులు చేపట్టాలి



ఎరుగుడుదిన్నె చెరువు, దొడ్డేటి చెరువుల కింద ఎనిమిది ఎకరాల సాగుభూమి ఉంది. గతంలో అరటి, మిర్చి, టమోటా వేసేవాడిని. బోర్లలో భూగర్భజలమట్టం అడుగంటింది. కొత్తగా రెండు బోర్లు వేశాను. నీరు లభ్యంకానందున అరటి తీసి వేశాను. ప్రస్తుతం ఒక్క బోరు నుంచే నీరు వస్తోంది. మిరప వేశాను. మెట్టపైర్లుగా ఆముదం, కంది వేశాను. చెరువు తూములకు మరమ్మతులు చేసి గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం నుంచి నీరు చేరేలా చూడాలి.

- మారుగొండ్ల తిరుపతి, రైతు

జీవోను పక్కాగా అమలు చేస్తేనే ఫలితం

- రైతు సంఘాల ప్రతినిధులు


సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సుబాబుల్, జామాయిల్ రైతులు, రైతు నాయకులు కోరిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లకు ఇచ్చిన 493 జీవోను స్వాగతిస్తున్నామని రైతు సంఘాల ప్రతినిధులు తెలిపారు. సోమవారం స్థానిక కల్యాణి కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు, చుంచు శేషయ్య, రైతు సంఘం నుంచి హనుమారెడ్డి, వైఎస్ఆర్ సీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఎం.సుబ్బారెడ్డి మాట్లాడారు. సుబాబుల్, జామాయిల్ కొనుగోలుకు ప్రైవేటు వ్యాపారులకూ అనుమతి ఇవ్వాలని కోరుతూ గత నెల 31న జరిపిన ఆందోళనకు స్పందించి జీవో ఇవ్వడం శుభసూచికమన్నారు. ఎలాంటి లొసుగులు లేకుండా, అక్రమ వ్యాపారం జరగకుండా అరికడితేనే ఫలితం ఉంటుందన్నారు. రైతులకు ఆన్‌లైన్ ద్వారా సకాలంలో డబ్బు చెల్లించేలా మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా వ్యాపారం చేసే వ్యాపారులకు తగిన జరిమానా విధించాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ కొనుగోలు తీరుపై అధికారులు, రైతు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ కొనుగోలు తీరుపై అధికారులు, రైతు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఓపీడీఆర్ ప్రతినిధి చావలి సుధాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయమైనది దేనికీ భయపడదు - ఎందుకంటే శాస్త్రం అనేది సత్యం కనుక | **మంచి మాటలు** | అభివృద్ధి యాదృచ్ఛికం కాదు. అదో అవసరం, సామాజిక ధర్మం

స్వరాజ్య భావాలు



నరసింహారెడ్డి వినియోగించిన ఫిరంగి (అంతర చిత్రంలో ఫిరంగి గుండు)

వాట్సన్‌కు దిమ్మ తిరిగేలా...



అప్పటికి ఇంకా దేశంలో ఆంగ్లేయుల మీద తిరుగుబాటు ప్రారంభం కాని రోజులు. ఝాన్సీ లక్ష్మీబాయి కూడా రంగంలోకి రాలేదు. అలాంటి రోజుల్లోనే క్రీ.శ 1846 జులై పదో తేదీ.. అర్ధరాత్రి 12 గంటలు దాటింది. నిజాం నవాబు ఆంగ్లేయులకు ఇచ్చిన దత్త మండలంలోని పట్టణాలు, నగరాలు నిశ్శబ్దంగా నిద్రపోతున్నాయి. ఒక్క 'గిద్దలూరు పట్టణం' మినహా. 700 మంది బ్రిటిష్ సైనికులు ఇళ్లల్లో గాలి స్తున్నారు. బూట్ల చప్పుళ్లు, కత్తుల అరుపులు, హోరుగ గాలి.. వాన పడే టట్టు ఉన్న వాతావరణం. ఆంగ్లేయుడైన కెప్టెన్ వాట్సన్.. మాటి మాటికి దొరికారా...అని తన దగ్గరకు వచ్చిన ప్రతి సైనికుడినీ అడుగుతున్నాడు. వారు లేదని చెబుతున్నారు. ఇంతలో వాన పెద్దదై కుంభవృష్టిగా మారింది. ఇంతలో బలి.. బలి.. కోటలి.. అనే మాటలు ఉప్పెనలా వచ్చాయి. ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు. విప్లవ వీరుడు, దేశంలోనే తొలి స్వాతంత్ర్య పిపాసి, గిద్దలూరు సమీపంలోని కొత్తకోట దుర్గాధిపతి 'ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి'. తన అనుచరులతో ఉప్పెనలా దూకాడు. ఆంగ్లేయుల తలలు బంతుల్లా ఎగిరాయి. వాట్సన్ తిరుగు ముఖం పట్టాడు.. ఇలా 1847 ఆగస్టు వరకూ ఆంగ్లేయులను వెంటాడిన ఈ సాహస వీరుడు మన ప్రాంతంలోనే తొలి స్వాతంత్ర్యోద్యమకారుడు. బ్రిటిష్ వారు తన ప్రాంత హక్కులను కాలరాసి, తన ఆదివత్తున్ని కాదనడంతో వారిని తరిమి కొట్టాలని కంకణం కట్టుకుని పోరాడుతూనే.. వారి కుట్రలకు బలయ్యారు. కానీ, ఆయన మరణం ఎందరో స్వాతంత్ర్య వీరులకు ప్రాణం పోసింది.

ఆంధ్రకేసరి పేరు మార్మోగేలా



అది 1928, మార్చి రెండో తేదీ. సైమన్ కమిషన్ ముంబయిలో అడుగు పెడుతున్న రోజు. ఆయన రాకను నిరసిస్తూ మద్రాస్ హైకోర్టు ప్రాంతంలో స్వాతంత్ర్యోద్యమకారులు ప్రదర్శన చేపట్టారు. కాల్పులు జరిగాయి. పార్థసారథి అనే యువకుడు చనిపోయాడు. శవం దగ్గరకు వెళ్లే అవకాశం కూడా ఆంగ్లేయ పోలీసు అధికారులు ఇవ్వడం లేదు. అలాంటి ఉద్రిక్త సమయంలో టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యంగా ముందుకు వెళ్లి గుండెను చూపి 'దమ్ముంటే కాల్చండి' అని నినదించారు. బ్రిటిష్ వారికి ధైర్యం చాలలేదు. ఆ సంఘటనతో తెలుగు నేల మొత్తం ఆంధ్రకేసరి.. అంటూ టంగుటూరిని జేజేలు పలికింది. ప్రకాశం తన ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తూ.. సొంత ఆస్తుల్ని సైతం హారతి కర్పూరం కరిగించి స్వాతంత్ర్య ఉద్యమ యజ్ఞానికి హారతిగా ధారపోశారు.

డప్పులతో దడదడలాడించిన 'బుడగయ్య'



కొన్ని సార్లు మనం యుద్ధమే చేయనక్కర్లేదు. మన చేతిలో ఆయుధాలుగా అవతల వారిని హడాలెత్తించేలా చేస్తాయి. ఇలాంటి సంఘటన 'మద్దులూరు' గ్రామంలో జరిగింది. బ్రిటిష్ అధికారులు పన్నుల వసూలుకు వచ్చారు. పన్ను కట్టక పోతే జైలుకు పంపిస్తామని ప్రజలను బెదిరిస్తున్నారు. అదే గ్రామంలోని సాధారణ రైతు బుడగయ్య. అధికారులతోపాటు గ్రామంలోని పొలంలోకి వెళ్లాడు. అధికారులు పన్ను అడుగుతుంటే.. బుడగయ్య రైతులకు పన్ను కట్టొద్దని చెబుతూ వెళ్లాడు. గ్రామస్థులు బుడగయ్య మాటను పాటించారు. అధికారులు పశువులను జప్తు చేసి తీసుకువెళుతున్నారు. బుడగయ్య పశువులు ఊరు పొలిమేర దాటే లోపల పక్క గ్రామాల నుంచి 20 మంది డప్పు కళాకారులను తీసుకువచ్చాడు. వారికి పరిస్థితి మొత్తం చెప్పాడు. దాంతో వారు కూడా దేశభక్తి ఉత్సాహంగా డప్పులు కొట్టడం ప్రారంభించారు. అధికారులు తోలుకు వెళుతున్న పశువులు ఆ శబ్దాలకు బెదిరి మళ్లీ ఊర్లోకి పరుగులు పెట్టాయి. మన గ్రామీణుల దేశాభిమానానికి గుర్తుగా ఈ సంఘటన చరిత్ర పుటల్లోకి ఎక్కింది.



నల్లమల అడవులు అణువణువునా స్వేచ్ఛ కోసం ఆరాటపడ్డాయి. కొత్తకోట, గిద్దలూరు, దిగువ మెట్ట బ్రిటిష్ పాలకులను ఎదిరిస్తూ ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి సారథ్యంలో తిరస్కార ఘీంకారావం వినిపించాయి. ఒంగోలు, కనపర్తి, దేవరంపాడు, నేలటూరు, గురవారెడ్డిపాలెం ఆంధ్రకేసరి టంగుటూరి పిలుపుతో ఉప్పు సత్యాగ్రహంలోకి ఉవ్వెత్తున ఉరికాయి. కనిగిరి నుంచి దరిశి చెంచయ్య గదర్ పార్టీ పేరుతో వినిపించిన పొలికేక ఆంగ్లేయుల గుండెలకు సింహనాదమై తాకింది. చీరాల-పేరాల స్థానిక స్వపరిపాలనా ఉద్యమంతో ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య చూపిన నిరసన మార్గం దేశానికే తలమానికంగా మారింది. కందుకూరులో జాతిపిత మహాత్మాగాంధీ సమక్షంలో ఊపిరి పోసుకున్న స్వదేశీ వస్తు ఉద్యమం, ఖద్దరు విప్లవానికి నాంది పలికింది. మద్దిపాడులో కడియం యానాదయ్య అనే దేశ భక్తుని ప్రాణ త్యాగం గుండ్లకమ్మనే కన్నీరు పెట్టించింది. అమ్మనబ్రోలు నవాబులైనా, అద్దంకి అయ్యంగార్లు అయినా.. అందరి కోరికా ఒక్కటే. స్వాతంత్ర్యం.. స్వాతంత్ర్యం.. స్వేచ్ఛ స్వేచ్ఛ..ఇలా.. అందరూ తర తమ భేదాలు మరిచి ఏకతాటిపై బ్రిటిష్ వారిని వెళ్లగొట్టేందుకు ఉద్యమించిన గడ్డ మనది. ఉప్పొంగిన జాతీయ భావ హృదయాలు మనవి. సుమారు 200 ఏళ్ల పాటు సాగిన స్వాతంత్ర్య ఉద్యమ గీతికలో మనవే చైతన్య గళాలు. ధిక్కార ఢంకారావాలు. నేడు స్వాతంత్ర్య దినోత్సవాలకు సిద్ధమైన వేళ.. మన మంతా దేశభక్తికి పునరంకితమవుతూ.. ఆనాటి మన పెద్దల పోరాట పటిమను గుర్తు చేసుకుందాం.. స్ఫూర్తి పొందుదాం.

– న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతిక విభాగం

1907, జులై13న ఒంగోలులోని గ్రేడ్-2 న్యాయవాది మిట్టదొడ్డి సుబ్బారావు హంటర్ చర్యను నిరసిస్తూ కొత్తపట్నంలో సభ జరిపి లజపతిరాయ్‌కి వేసిన శిక్షను ఖండించారు. ఇది ఆ రోజుల్లో పెద్ద సాహసం.

నారీ.. స్వాతంత్ర్య భేరి



1921లో చీరాలకు చెందిన రావూరి అలివేలు మంగతాయారు పన్ను కట్టడానికి నిరాకరించి మూడు నెలల జైలు శిక్షకు గురయ్యారు. గాంధీజీ చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. గిద్దలూరుకు చెందిన చేగిరెడ్డి లీలావతి వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని ఏడు నెలల జైలు శిక్ష అనుభవించారు. పేరాల వాసి పిసిపాటి త్రిపురాంబకూ ఇదే అనుభవం ఎదురైంది. మద్దిరాలపాడు గ్రామానికి చెందిన చిగురుపాటి చెన్నమ్మ సబ్ కలెక్టర్‌ను ధిక్కరించి పన్ను చెల్లించేది లేదని ఖరాఖండిగా చెప్పారు. గ్రామం మొత్తం చెన్నమ్మకు బాసటగా నిలవడంతో బ్రిటీష్ వాళ్లు ఏమీ చేయలేకపోయారు. 1930 దేవరంపాడు ఉప్పు సత్యాగ్రహ శిబిరాన్ని తొలగించేందుకు బయల్దేరిన బ్రిటిష్ పోలీసులను మార్గ మధ్యంలోనే కరవది గ్రామ రైతు కుటుంబాల మహిళలు ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. జాతీయ జెండా ఎగురవేస్తూ ఆనాటి జిల్లా కలెక్టర్‌తో వీర వనితలుగా గుర్తింపు పొందారు.

కాక పుట్టించిన కమ్యూనిస్టులు





కొత్తపట్నంలో 1937 మే1న ఏర్పాటైన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాజకీయ, ఆర్థిక వేసవి పాఠశాల బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. మొత్తం 170 మంది యువకులు ఇందులో శిక్షణ కోసం వెళ్లారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, వాసిరెడ్డి శివలింగ ప్రసాద్, పిడతల రంగారెడ్డిలాంటి వారి భవిష్యత్తు భావజాలానికి ఈ శిబిరం నాందీ పలికింది. వీరికి శిక్షణ ఇచ్చిన ఉపన్యాసకులు ఇందూలాల్ యాజ్ఞిక్, జహీరు హజరా బేగం, స్వామి సహజానంద సరస్వతి, ఆచార్య ఎన్జీరంగా, లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్, అచ్యుత్ పట్వర్ధన్, బాటిల్‌వాలా, సీసీ అల్లాంగో లాంటి హేమాహేమీలు. ఇక బ్రిటిష్‌వారు బెంబేలెత్తకుండా ఉంటారా చెప్పండి. అనుక్షణం వీరందరినీ డేగల్లా నిశితంగా గమనించేవారు. స్వాతంత్ర్య సమర యోధుడు సాగి విజయరామరాజు ఇక్కడ కత్తిసాము, కర్రసాము నేర్పేవారు. 1937 మే 21న అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ వెల్గోడి రెండు బస్సుల నిండా రిజర్వు పోలీసులతో వచ్చి.. వీరిని అరెస్టు చేయించారు. చాలా మందిని తీవ్రంగా గాయపరిచాడు. అయినా ఉద్యమ కాంక్షను అణచలేక పోయాడు.

ముస్లిం సోదరుల ధీరత్వం



చీరాలకు చెందిన జనాబ్ గౌస్‌బేగ్ 1920లో కలకత్తా కాంగ్రెస్ మహాసభలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్యతో కలిసి పాల్గొని ఉద్యమ స్ఫూర్తి పొందారు. 1922 జులై 22న పన్నుల నిరాకరణలో పాల్గొన్నందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఈయనకు ఏడాది జైలు శిక్ష విధించింది. మళ్లీ 1930 ఏప్రిల్ 24న దేవరంపాడు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఏడాది పాటు శిక్ష అనుభవించారు. 1932లోనూ మరో మారు జైలు శిక్షకు గురయ్యారు. 1972 ఆగస్టు 15న భారత ప్రభుత్వం ఈయనను తామ్ర పత్రంతో సత్కరించింది. ఒంగోలుకు చెందిన షేక్ రహంతుల్లా బ్రిటిష్ కార్యాలయాల మీద బాంబు దాడి చేసిన కేసులో 1943 మార్చి నుంచి 1944 ఫిబ్రవరి వరకూ తంజావూరు జైలులో నిర్బంధానికి గురయ్యారు. మార్కాపురానికి చెందిన మీర్జా మహబూబ్ బేగ్ రెండు నెలల జైలు శిక్ష అనుభవించారు. దగ్గుబాడు గ్రామానికి చెందిన షేక్ రహంతుల్లా క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1943 మే 27న అరెస్టై, ఆలీపురం క్యాంప్‌జైలులో ఆరు నెలలు ఉన్నారు. బేస్తవారపేటకు చెందిన నన్నె సాహెబ్ పరిస్థితి కూడా ఇంతే. అమ్మనబ్రోలుకు చెందిన షేక్ చిన్‌గీషాషా చాలా పేదవారు. దేశభక్తికి మాత్రం కొరతలేదు. కనపర్తి ఉప్పుకొఠారులపై దాడి చేసినందుకు 1942 ఆగస్టులో ఇతనిని ఆంగ్లేయులు ఖైదు చేసి 20 రోజులు ప్రశ్నలతో వేధించారు.

ఉప్పు సత్యాగ్రహ యోధులు

1930 ఉప్పు సత్యాగ్రహం యావద్దేశంలో ఎంత ప్రకంపనలు సృష్టించిందో, మన జిల్లాలోనూ దానికి రెట్టింపు ప్రభంజనమే నెలకొల్పింది. ఈ ఉద్యమ కాలంలో జిల్లాలో 58 మంది అరెస్టయ్యారు. వారిలో నెల నుంచి రెండేళ్ల వరకూ జైలు శిక్ష అనుభవించిన వారు ఉన్నారు. కర్లపాలెం కృష్ణారావు(చీరాల), ఆలపాటి నారాయణ(ఇనమెనమెళ్లూరు), బొద్దులూరి రామయ్య (కరవది), యార్లగడ్డ లింగయ్య(కారంచేడు), అవ్వారు రాములు(సంతనూతలపాడు), పోతినేని రాఘవులు(అల్లూరు), రామచంద్రుని వెంకటప్ప(టంగుటూరు), నాళం సుబ్బారావు గుప్తా(కారంచేడు) మొదలైన వారు ఇందులో ఉన్నారు.



దేవరంపాడు స్తూపం

క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం



పొదిలి, న్యూస్‌టుడే: కైపు వీరారెడ్డి.. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా పొదిలి తాలూకా మునగపాడుకు చెందిన కైపు వెంకటపతిరెడ్డి, కోటమ్మ కుమారుడు. 1909 జనవరి ఏడో తేదీ జన్మించారు. ధనిక, భూస్వామ్య కుటుంబంలో పుట్టిన వీరారెడ్డి స్వాతంత్ర్యోద్యమం వైపు ఆకర్షితులయ్యారు. గాంధీజీ పిలుపుతో చుట్టుపక్కల గ్రామాల్లో గుర్రంపై తిరుగుతూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు కృషి చేశారు. 1941లో క్విట్ ఇండియా ఉద్యమానికి మన ప్రాంతంలో నాయకత్వం వహించినందుకు బ్రిటీష్ ప్రభుత్వం వీరారెడ్డిని అరెస్టు చేసి పొదిలి, కందుకూరు, నెల్లూరు జైలుకు తరలించింది. అక్కడి నుంచి కొన్ని రోజులు బళ్లారి సెంట్రల్ జైలుకు తరలించారు. అక్కడ మూడు నెలలు కఠిన కారాగార శిక్ష అనుభవించి విడుదలయ్యారు. ఆ తర్వాత కూడా ఊరూరా గ్రామసభలు నిర్వహిస్తూ, బుర్రకథలు, హరికథల ద్వారా ప్రజలను చైతన్యపరిచి స్వరాజ్య కాంక్షను ప్రజల్లో రగిలించి దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని కృషి చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెల్లూరు జిల్లా బోర్డు అధ్యక్షుడిగా, పొదిలి తాలుకా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇరిగేషన్ కమిటీ సభ్యుడిగా, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడిగా వీరారెడ్డి పని చేశారు. 1962లో మృతి చెందారు. వీరారెడ్డికి భార్య నాగమ్మ, కుమారులు కైపు బ్రహ్మారెడ్డి, కైపు వెంకట సుబ్బారెడ్డి, కైపు వెలుగొండారెడ్డి, కుమార్తెలు వీరమ్మ, రాములమ్మ ఉన్నారు. చివరి కుమారుడు కైపు వెలుగొండారెడ్డి ఇరిగేషన్ శాఖలో ఏఈ పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. తండ్రి స్ఫూర్తితో సమాజ సేవా కార్యక్రమాలు చేయాలనుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.




అప్పట్లో మునగపాడులో వీరారెడ్డి నివాసం ఉన్న ఇల్లు

సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా మన జిల్లాలోని 33 మంది గ్రామాధికారులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. పెద్దసాంబయ్య(వీరన్నపాలెం), , షేక్ ఆదాం సాహెబ్, బడే పాశ్చ(ఉప్పుటూరు), కొరిటాల సోమయ్య (అడుసుమిల్లి), మఠం కోటిలింగం(ద్రైవాలరావూరు), మారెళ్ల వరదయ్య(జాగర్లమూడి), ఈదర సీతారామయ్య(తమ్మవరం), గోరంట్ల వీర రాఘవయ్య(పోతుకట్ల), తూమాటి వెంకటసుబ్బయ్య(తిమ్మన్నపాలెం) మొదలైన వారు ఇందులో ఉన్నారు.

గదర్ యోధుడా వందనం...



కనిగిరి, న్యూస్‌టుడే: పరపీడనను పారదోలేందుకు.. భరతమాత దాస్య శృంఖలాలను తొలగించేందుకు పోరాడిన యోధుల్లో దరిశి చెంచయ్య ఒకరు. గదర్ పార్టీ వీరునిగానూ ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం విదేశాల్లోనూ దేశ స్వాతంత్ర్యం కోసం గళమెత్తారు. అదే సమయంలో దేశంలోని సాంఘిక దురాచారాలపైనా ఉద్యమ శంఖం పూరించారు. కనిగిరి పట్టణం కొట్ల బజారుకు చెందిన చెంచయ్య- స్థానిక చుట్టు బావి వద్ద ఆనాటి తహసీల్దారు విపరీత పోకడలను ప్రశ్నించడం ద్వారా తన ధిక్కార స్వరాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఒంగోలులో మెట్రిక్యులేషన్, మద్రాసు పచ్చయ్యశెట్టి కళాశాలలో ఇంటర్, మద్రాసుకు చెందిన బీఎస్‌శెట్టి, బెంగళూరుకు చెందిన చిన్నయ్యస్వామిశెట్టి ఆర్థిక సాయంతో అమెరికా లోగల్ టౌన్ వ్యవసాయ కళాశాలలో చదువు పూర్తి చేశారు. అమెరికాలో చదువుతున్న సమయంలోనే భారత స్వాతంత్ర్యం కోసం పోరాడేందుకు పంజాబ్, బెంగాల్‌కు చెందిన హరదయాళ్, జితేంద్రనాథ్, లాహిరితో కలిసి శానిఫ్రాన్సిస్కోలో 1913లో గదర్ పార్టీని స్థాపించారు. తెల్లవాళ్లను ఎదుర్కోవాలంటే తుపాకీ పేల్చడం తెలిసి ఉండాలని నేర్చుకున్నారు. కర్రసాము, గుర్రపు స్వారీ, కత్తిసాము తుపాకీ గుండ్ల తయారీ నేర్చుకున్నారు. 1915లో అమెరికా నుంచి భారత్‌కు ఓ నౌకలో ఆయుధాలు తెస్తూ ఓ నమ్మక ద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటీష్ పాలకులతో బ్యాంకాక్‌లో నిర్బంధానికి గురయ్యారు. బ్రిటీష్ పాలకుల చిత్రహింసలకు గురయ్యారు. ఉద్యమ పంథాను వీడితే మంచి కొలువు ఇస్తామని ఆశ చూపినా.. చెంచయ్య పోరాటాన్ని వీడలేదు. స్వరాజ్య సాధనలో భాగంగా లాహోర్, మదరాసు, బెంగాల్, కలకత్తా, దిల్లీ కోయబత్తూరు, రంగూన్ జైళ్లలో ఎనిమిదేళ్ల కారాగార శిక్ష అనుభవించారు. అంతేకాదు.. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ అనేకసార్లు వెలికి గురయ్యారు. సుభద్రమ్మ అనే మహిళను కులాంతర వివాహం చేసుకోవడంతో పాటు పరిపూర్ణ అనే దళిత బాలికను దత్తత తీసుకుని పెంచి పెద్ద చేశారు. స్త్రీ విద్య, కులాంతర వివాహాలు, హరిజనోద్యమం, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా తుది శ్వాస వరకూ పోరాడారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నడిపిన ఓ పత్రికకు చెంచయ్య ఆర్థిక సాయం అందించమూ ఓ విశేషమే.



స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తి .. మంగతాయారు

చీరాల, న్యూస్‌టుడే : భారత స్వాతంత్ర్య పోరాటంలో చీరాల, పేరాల ఉద్యమం ఓ మరపురాని ఘట్టం. అప్పట్లో చీరాల, పేరాలగా ఉన్న రెండు పంచాయతీలను విలీనం చేసి పురపాలక సంఘంగా మార్చడాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. బ్రిటిష్‌వారి నిర్ణయాన్ని ధిక్కరించి పన్నులు కట్టకుండా నిరసన తెలిపారు. దీంతో ఆగ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం పన్నులు కట్టని వారిపై కేసులు నమోదు చేసి జైలుకి పంపుతామని హెచ్చరించినా ప్రజలు బెదరలేదు. ప్రభుత్వాన్ని ధిక్కరించిన ఆరుగురిపై కేసులు నమోదుచేసి జైలుకు పంపింది. ఇందులో స్థానిక మహిళ రావూరి అలివేలు మంగతాయారు ఉన్నారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో బ్రిటిష్‌వారిని ఎదిరించి జైలుకెళ్లిన మొదటి మహిళగా ఈమె కీర్తి గడించారు. జైలు కెళ్లివచ్చిన వారిని ప్రజల సమక్షంలో గాంధీ ఘనంగా సన్మానించారు.



గాంధీజీ సమక్షంలో సన్మానం పొందిన మంగతాయారు (దాచిన చిత్రం)

సూక్ష్మ కళ .. దేశభక్తి భళా



ఎందరో త్యాగధనుల పోరాటంతో స్వాతంత్ర్యం సిద్ధించింది. ఈ అపురూప వేడుక సందర్భంగా చీరాలకు చెందిన కళాకారులు సూక్ష్మకళ ద్వారా దేశ పటం, త్రివర్ణ పతాకాలు తయారుచేసి దేశంపై ఉన్న భక్తిని చాటుకుంటున్నారు.

వేటపాలెం మండలం కొత్తపేటకు చెందిన పర్నా అశోక్‌కుమార్ చీరాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈయనకు చిన్ననాటి నుంచి సూక్ష్మకళ వస్తువులను తయారుచేయడం అంటే ఇష్టం. స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా బియ్యపు గింజపై జాతీయ జెండాతోపాటు ఐ లవ్ మై ఇండియా, మిరపగింజపై త్రివర్ణపతాకం, అగ్గిపుల్లపై ఇండియాను రూపొందించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన లిమ్కా బుక్‌లో స్థానం సంపాదించుకున్నారు.

– న్యూస్‌టుడే, చీరాల పట్టణం



పెన్సిల్‌పై రూపొందించిన మూడు సింహాల చిహ్నం



బియ్యపు గింజపై త్రివర్ణ పతాకం



మిరప గింజపై త్రివర్ణంలో దేశ పటం

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!



బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!

వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట

బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం

ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org

Cell: 80085 51844

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET GO

బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది:1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn వచ్చిన సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలిపి రాసినప్పుడు! ఏమిటిది: Get up and go

సర్కారీ భూమికి చెర... పేదలకు ఇళ్లు ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

స్థలాన్ని సేకరించడంలో విఫలమయ్యారు. తొలుత జనావాసాలు లేని ఇంది రమ్మ-2 పథకం వద్ద 8 ఎకరాల స్థలం ఎంపిక చేసినా అది సామాజిక అవసరాలకు వదిలింది కావడంతో విఫలమైంది. ఈ క్రమంలో స్థానిక రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం పెద్దనాగులవరం రోడ్డులోని 236 సర్వే నెంబరులో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని యోచించారు. ప్రస్తుతం మంజూరైన 1,020 గృహాలతోపాటు రెండో విడతలో మంజూరు కానున్న మరో రెండు వేలకు పైగా గృహాలు నిర్మించేందుకు కూడా అక్కడ కావాల్సినంత భూమి ఉంది. కానీ దానికి గతంలోనే అసైన్‌మెంట్ పట్టా తీసుకున్న కొందరు రాజకీయ నేతలు, అధికారులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఇప్పటికే పనులు మొదలు కావాల్సిన గృహ నిర్మాణాలు ఒక్క అడుగు కూడా ముందుకుపడని పరిస్థితి నెలకొంది.

● సాగులో లేని అసైన్‌మెంట్ భూములు

పట్టణాన్ని ఆనుకుని పెద్దనాగులవరం రోడ్డులో రాజ్యలక్ష్మి కాలనీకి ఎదురుగా 236 సర్వే నెంబరులో సుమారు 49.46 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దాంట్లో ప్రస్తుతం అండగల్ దాఖలాగా అయిదుగురి అధీనంలో 9.39 ఎకరాల అసైన్‌మెంట్ పట్టాలు ఉన్నాయి. దశాబ్దాల క్రితమే దానికి వాళ్లు అసైన్‌మెంట్ పట్టాలు పొందారు. 236-2ఎలో 1.65 ఎకరాల శ్మశాన స్థలం కూడా ఉంది. మరో అయిదెకరాల వరకు రెండు సామాజికవర్గాల వారు శ్మశానస్థలంగా ఉపయోగించుకుంటున్నారు. ఇవన్నీ పోగా ఇంకా 33.42 ఎకరాల భూమి మిగిలి ఉంది. ప్రస్తుతం అడంగల్‌లో ఆ భూమి అంతా ఇతరుల కింద ఉంది. దాంట్లో కూడా కొందరు అసైన్‌మెంట్ పట్టాలు పొంది ఉన్నా నేటికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు తీసుకోలేదు. ఆన్‌లైన్ చేయించుకోలేదు. సాగుకు పనికివచ్చే భూమిని పేదలకు ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలు ఇస్తుంది. కానీ ఆ విధంగానే భూములు పొందినా నేడు ఎవరూ అక్కడ సాగులో లేరు. అంతా చిల్లచెట్లతో నిండి ఉంది. ఈ క్రమంలోనే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఆ భూమిని సేకరిస్తే సుమారు మూడువేల మందికి గృహ సదుపాయం కల్పించవచ్చని అనుకున్నారు. కానీ ఆదిలోనే పలు అవాంతరాలు ఎదురు కావడంతో ప్రస్తుతం పట్టించుకోవడంలేదు.

● నేతలపై పెరిగిన ఒత్తిడి..

అందరికీ ఇళ్లు పథకం కింద 236 సర్వే నెంబరులో భూమిని సేకరించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసి అక్కడ అసైన్‌మెంట్ పట్టాలు పొందిన కొందరు రాజకీయ నాయకులపై ఒత్తిడి తేవడం ప్రారంభించారు. ప్రధానంగా తమ భూముల జోలికి పోకుండా అధికారులను ఆదేశించాలని కోరారు. ఆ సర్వేనెంబరులో భూములున్న వాళ్లలో కొందరు పెద్దస్థాయి వ్యక్తులు ఉండటంతో నాయకులు కూడా ఒక అడుగు వేనకేస్తున్నట్లు తెలిసింది. వారి ఆదేశాల అనుసారమే అధికారులు కూడా అక్కడ భూమిని సేకరించే పనిని విరమించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి మూడు వేల మంది ఇళ్లు లేని పేదలకు సొంతింటి కలను నిజం చేసే అవకాశం ఉన్నా కొందరు పెద్దల కోసం నేతలు మిన్నకుండిపోవడం విమర్శలకు దారి తీస్తోంది. అంతేకాక ప్రభుత్వం ప్రజావసరాల కోసం అసైన్‌మెంట్ భూమిని సులువుగానే సేకరించవచ్చు. వ్యవసాయం కోసం ఇచ్చిన భూములను సాగు చేసుకోకపోయినా వారిపై యంత్రాంగం పట్టించుకోకపోవడం ఏంటని అందరికీ ఇళ్లు పథకం లబ్ధిదారులు వాపోతున్నారు. నిజానికి సాగులో లేని అసైన్‌మెంట్ భూముల్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. నేతలు కూడా ఈ విషయంపై గట్టిగా దృష్టి పెట్టి వేలాది మంది ప్రజల కోసం ఆలోచిస్తే అందరూ హర్షిస్తారనేది వాస్తవం.



సుమారు అయిదు ఎకరాల్లో ఉన్న రెండు సామాజికవర్గాల శ్మశాన స్థలం



భూసేకరణకు సిద్ధం కావడంతో శుభ్రం చేసి కంచె వేసుకున్న అసైన్‌మెంట్ పట్టాదారుని భూమి


● ఎక్కడ వెదికినా దొరకని ప్రభుత్వ భూమి..

మార్కాపురం పట్టణం చుట్టుపక్కల ఎక్కడా ప్రభుత్వ భూమి ఎక్కువ మొత్తంలో లేదు. ఎక్కడైనా దొరికినా 5 నుంచి 10 ఎకరాల్లోపు మాత్రమే. అందరికీ ఇళ్లు పథకానికి కూడా ప్రస్తుతం చెన్నరాయునిపల్లిని ఆనుకుని ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాక కొండేపల్లి రోడ్డు, ఎస్టేట్ సమీపాల్లో కూడా ఉన్న ప్రభుత్వ భూముల్ని పరిశీలిస్తున్నారు. ఒకే చోట అన్ని గృహాలను నిర్మించేందుకు అవకాశం ఉన్నది మాత్రం ఒక్క నాగులవరం రోడ్డులో మాత్రమే. అయినా అక్కడ నెలకొన్న పలు కారణాల వల్ల సేకరణ ప్రక్రియకు విఘాతం ఏర్పడింది.

ప్రభుత్వ భూములు దొరకడంలేదు

- షేక్ ఫజులుల్లా, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

పట్టణంతోపాటు చుట్టుపక్కల ఎక్కడా ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ భూమి దొరకడంలేదు. అందరికీ ఇళ్లు పథకానికి సంబంధించి భూమిని సేకరించి ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఎప్పుడో కోరాం. కానీ ఒకేచోట భూమి దొరకలేదు. పెద్దనాగులవరం రోడ్డులో ఉన్న భూమికి అసైన్‌మెంట్ పట్టాలున్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. వారికి పరిహారం ఇచ్చైనా అక్కడ భూమిని సేకరించి ఇస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.




తండాలో స్తంభం ఎక్కి విద్యుత్తు పనులు చేస్తున్న ప్రయివేటు వ్యక్తి

కరెంటు పోతే రెండు రోజులు చీకటే!

•నల్లమల కొండవాలు గ్రామాల దుస్థితి

•మరమ్మతులకు ప్రయివేటు సిబ్బందే దిక్కు



ఇందిరానగర్ చెంచు కాలనీలో స్తంభాలు లేక కర్రలకే కట్టిన తీగలు



పరివర్తకం మరమ్మతులతో నాగులవరంలో తీగకు తాడు కట్టి విద్యుత్తు సరఫరా

అర్ధవీడు, న్యూస్‌టుడే : విద్యుదుత్పత్తిలో రాష్ట్రం మిగులు స్థాయికి చేరుకున్నా వినియోగదారులకు మాత్రం సరఫరాలో కోతలు తప్పడం లేదు. నల్లమల కొండలను ఆనుకుని ఉన్న అర్ధవీడు మండల మారుమూల గ్రామాల్లో ఈ సమస్య మరింతగా తీవ్రంగా ఉంది. అర్ధవీడు మండలంలోని ఆరు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో నలుగురు లైన్‌మేన్లు, పది మంది వరకు సిబ్బంది కొరత వేధిస్తోంది. ఒకవైపు వర్షాకాలం రావడం, విద్యుత్తు తీగలు తెగిపోవడం, పరివర్తకాలు మరమ్మతులకు గురవడంతో సక్రమంగా విద్యుత్తు సరఫరా కావడం లేదు. ఈ స్థితిలో విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది చిన్నపాటి సమస్యలను కూడా అధిగమించలేకపోతున్నారు. వర్షాకాలంలో ప్రధానంగా తీగలకు చెట్ల కొమ్మలు తగులుకోవడం, స్తంభాలకు తీగలు వేళాడే సమస్యలు, గాలివానలకు విద్యుత్తు పంపిణీలో అంతరాయం ఉంటుంది. ఈ అంతరాయాల మధ్య వచ్చీపోయే విద్యుత్తు సరఫరాతో వీధిదీపాలు, గృహాల్లోని విద్యుత్తు పరికరాలు కాలిపోతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే గ్రామాల్లో మరుసటి రోజు కూడా సరఫరా ఉండటం లేదు. ప్రయివేటు వ్యక్తులు చొరవ తీసుకుంటేనే రెండు రోజుల తరువాత అయినా విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు నోచుకుంటుంది.

విద్యుత్తున్నా అధికారులేరీ?

అర్ధవీడు మండలంలోని 15 పంచాయతీల పరిధిలో ఆరు విద్యుత్తు ఉపకేంద్రాల నుంచి సుమారు 36 ఫీడర్ల మీద 38 గ్రామాలకు విద్యుత్తు సరఫరా అవుతోంది. మొహిద్దీన్‌పురం, దొనకొండ, కాకర్ల, అంకభూపాలెం, పెద్దకందుకూరు, నాగులవరం గ్రామాలకు లైనుమేన్ల కొరత ఉంది. వెలగలపాయ, పాపినేనిపల్లి గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఉపకేంద్రాల్లో సిబ్బంది నియామకాలు జరగలేదు. ఈ కేంద్రాల పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడినా అధికారికంగా సాగడం లేదు. ప్రయివేటు వ్యక్తులే మరమ్మతులు చేసి ఆదుకుంటున్నారు. రాత్రివేళ విద్యుత్తు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించే పరిస్థితి లేదు. నాగులవరం, మొహిద్దీన్‌పురం, దొనకొండ, బొల్లుపల్లి, కొత్తూరు గ్రామాల్లో ఎక్కువగా విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. తీగలు కిందకు వేళాడుతున్నాయి. నాగులవరం, కాకర్ల, యాచవరం, అర్ధవీడు గ్రామాల్లో లోవోల్టేజి వల్ల నిత్యం ఫ్యూజులు కొట్టేసి, జంపర్లు కాలిపోతున్నాయి. ఇందిరానగర్, బొమ్మిలింగం చెంచు కాలనీల్లో విద్యుత్తు స్తంభాలు లేక కర్రలపై తీగలు బిగించారు. ఈ గ్రామాల్లో పరివర్తకాలు మరమ్మతులకు గురైతే సిబ్బంది కొరత వల్ల బాగుచేయడానికి కనీసం రెండు, మూడు రోజులు పడుతుంది. ఇంతటి సమస్యలు మారుమూల గ్రామాల వినియోగదారులను వేధిస్తున్నా విద్యుత్తుశాఖ అధికారుల్లో చలనం ఉండటం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మండలంలో విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యలను అధిగమిస్తాం..

మండల పరిధిలో లైనుమెన్ల కొరత ఉంది. దీంతో విద్యుత్తు సమస్యలు వెంటాడుతున్నాయి. ఉన్న సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగిస్తాం. విద్యుత్తు సమస్య తలెత్తకుండా చూస్తున్నాం.

-శ్రీనివాసరెడ్డి, విద్యుత్తుశాఖ ఏడీ, కంభం



నివాళులర్పిస్తున్న సోషల్ మీడియా ఫర్ సొసైటీ ప్రతినిధులు

చనిపోయిన చిన్నారులకు కొవ్వొత్తులతో నివాళి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లో ఆక్సిజన్ అందక మృతి చెందిన చిన్నారులకు సోమవారం రాత్రి సోషల్ మీడియా ఫర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కర్నూలు రోడ్డులోని సాగర్ హోటల్ కూడలిలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనరు మాదాల చిరంజీవి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆక్సిజన్ అందక చిన్నారులు మృతి చెందిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బహుజన రచయితల వేదిక కన్వీనరు నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ మతోన్మాద అజెండాను అమలు చేయడంలో చూపుతున్న శ్రద్ధలో కొంచెం కూడా ప్రజల సంక్షేమంపై పెట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శివకుమార్, బాలకృష్ణ, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశల 'సాగరం'!

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాయి. వర్షాలు లేకపోవడం, సాగర్ జలాలు అడుగంటిపోవడంతో దుర్భిక్ష పరిస్థితులు ఆవహించాయి. జులై 30 నాటికి జిల్లావ్యాప్తంగా 174 చెరువుల్లో నీరు ఉండగా, ఇప్పుడు 134 చెరువుల్లో మాత్రమే నీరు ఉంది. ఈ పదిహేను రోజుల్లో 40 చెరువులు నిండుకున్నాయి. వీటిలో దూపాడు, మార్కాపురం, యర్రగొండపాలెం చెరువులు ప్రధానమైనవి.

● యర్రగొండపాలెం పట్టణానికి 15 రోజుల కిందట రోజుకు 15 ట్యాంకర్లు అందిస్తే సరిపోయేది, ప్రస్తుతం ఆ నియోజకవర్గంలో రోజుకు 800 ట్రిప్పుల నీటిని తోలుతున్నారు. మార్కాపురం పట్టణంలోనూ ఇదే పరిస్థితి ఉంది. అయితే ఈ ప్రాంతాల్లో బోర్లలోను నీళ్లు లేకపోవడంతో భవిష్యత్తులో సరఫరా ఆందోళనకరంగా మారింది.

● ఒంగోలు నగరంలో జులై చివరి వారం నాటికి చెరువుల్లో 2100 మిలియన్ లీటర్లుండగా ప్రస్తుతం ఒకటో చెరువులో 1250 మిలియన్ లీటర్లు, రెండో చెరువులో 235 మిలియన్ లీటర్లు మాత్రమే నీరు అందుబాటులో ఉంది. ఇకపై అయిదు రోజులకు ఒకసారి మాత్రమే నీరిస్తామని అధికారులు ప్రకటించారు.

● నాగులుప్పలపాడు మండలంలో చూసుకుంటే అక్కడకు కొమ్ముమూరు కాలువ ద్వారా ఉప్పుగుండూరు చెరువును నింపి నీటిని అందించేవారు. ఇటు గుండ్లకమ్మలో నీరు లేకపోవడం, కొమ్ముమూరు కాలువ అడుగంటడంతో ఈ మండలంలోని 12 గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఉంది.

నీటి విడుదలపై స్పష్టత కరవు...!

ప్రస్తుతం జిల్లాకు అత్యవసరం సాగర్ జలాలు. కానీ ఎప్పుడు విడుదలవుతాయన్నది ఇంకా స్పష్టత రాలేదు. నెలరోజుల కిందటే తాగునీటి విభాగం అధికారులు 4 టీఎంసీల నీటి కోసం అడిగారు. మరోవైపు సాగునీటి కష్టాల కారణంగా జలవనరుల శాఖ అధికారులు కూడా ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. కానీ ఇటువంటి పరిస్థితుల్లో పాలకులు, ప్రజాప్రతినిధులు గట్టిగా ప్రయత్నిస్తేనే పనులు జరిగేది. జిల్లాకు ఉన్న అవసరాలు, ప్రస్తుతం లభ్యత చూసుకుంటే తాగునీటి కోసం అక్టోబరు నెలాఖరు వరకు గడిపేయాలంటే 4 టీఎంసీలు ఇవ్వాలని ప్రజాప్రతినిధులు అడుగుతున్నారు. కానీ నీటి విషయంలో ఎక్కడి నుంచి స్పష్టమైన హామీ లభించలేదు. ఎమ్మెల్యేలు కూడా కలిసి మాట్లాడుకుని ఈ విషయంపై ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం లేదు. అధికారులు కూడా తమ ప్రయత్నాలతో పాటు, ఇటు ప్రజాప్రతినిధుల మాటలపైనే ఆధారపడి ఉన్నారు. ఈ విషయమై తాగునీటి సరఫరా ఎస్ఈ సంజీవరెడ్డి మాట్లాడుతూ సాగర్ జలాలు కావాలని 40 రోజుల కిందటే అడిగామన్నారు. ఈ నెలాఖరు నాటికి 4 టీఎంసీలు రాకుంటే పరిస్థితి ప్రమాదకరంగా మారుతుందని చెప్పారు. ప్రత్యామ్నాయంగా ఎక్కడకక్కడ ట్యాంకర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్

విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

31 మంది వృత్తివిద్య టీచర్లకు బదిలీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌లో భాగంగా చివరగా సోమవారం వృత్తి విద్య టీచర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. పాత జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జరిగిన కౌన్సెలింగ్‌కు జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు హాజరయ్యారు. మొత్తం 31 ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న వృత్తి విద్య ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ జరిపి అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వులు అందజేశారు. బదిలీ అయినవారంతా ఒకే చోట ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయిన వారేనని డీఈవో తెలిపారు. దీంతో బదిలీల ప్రక్రియ పూర్తయిందన్నారు. జిల్లాలో బదిలీల ప్రక్రియ సజావుగా జరగడానికి సహకరించిన విద్యాశాఖ సిబ్బందిని డీఈవో అభినందించారు.

రైలు నుంచి జారిపడి యువకుడికి తీవ్రగాయాలు

● పరిస్థితి విషమం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన కరవది స్టేషన్ సమీపంలో జరిగింది. సుమారు 25ఏళ్ల వయసున్న గుర్తుతెలియని యువకుడు సోమవారం మధ్యాహ్నం వేగంగా ప్రయాణిస్తున్న రైలు నుంచి జారిపడ్డాడు. గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న సదరు యువకుడ్ని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. బాధితుడు ప్రస్తుతం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. బాధితుడు అపస్మారక స్థితిలో ఉండటంతో గుర్తించేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఒంగోలు జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సరాసరి వర్షపాతం 2.2 మి.మీ.

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా సరాసరి వర్షపాతం 2.2 మి.మీ. నమోదైంది. సోమవారం ఉదయం నుంచి పొడి వాతావరణం నెలకొన్నా... ఒంగోలులో సాయంత్రం ఆకాశం మేఘావృతమై ఓ మోస్తరు వర్షం కురిసింది. సంతమాగులూరు 36.2 మి.మీ., మార్టూరు 35.6, యద్దనపూడి 21, కారంచేడు 5.4, పుల్లలచెరువు 5.2, త్రిపురాంతకం 4, జె.పంగులూరు 3.6, కురిచేడు 3.6, చీరాల 2.4, దొనకొండ 2.2, కొండపి 2, సింగరాయకొండ 2, వేటపాలెం 1.2, పర్చూరు 1, ఒంగోలు, బల్లికురవ 0.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాస్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC TTD — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV — **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందాముురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.


maa — **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO — **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

చేపల పెంపకంలో జాగ్రత్తలు

వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపల చెరువుల నీటి గుణాలలో మార్పులు ఆకస్మికంగా చోటు చేసుకుంటాయి. వరుసగా రెండు, మూడు రోజుల పాటు మబ్బులుగా ఉండి, వర్షం కురుస్తున్నపుడు చెరువుల్లో ఆక్సిజన్ లోపం ఏర్పడి, ప్లవకాలు హఠాత్తుగా చనిపోవడం, పి.హెచ్. తగ్గడం వలన చేపలు ఒత్తిడికి గురయి వ్యాధుల బారినపడి అధిక సంఖ్యలో చనిపోతాయి. చేపల పెంపకదార్లు ఈ పరిస్థితులను గమనించి కొన్ని మెలకువలను పాటించి నష్టాలను తగ్గించుకోవచ్చు.



★ మబ్బులుగా ఉండి వర్షం కురుస్తున్నప్పుడు. సూర్యరశ్మి తగ్గిపోవడం వలన చేపల చెరువుల్లో నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ లోటు ఏర్పడి రాత్రిపూట, తెల్లవారుజామున అధిక సంఖ్యలో చేపలు చనిపోవడం, గట్ల వెంబడి నీటిపై తిరగడం గమనించవచ్చు. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 2 పి.పి.యం కన్నా తగ్గినట్లయితే చేపలు అధిక సంఖ్యలో ఒక్కసారిగా చనిపోతాయి. 4 పి.పి.యం కన్నా తక్కువ ఉంటే చేపలు చనిపోక పోయినప్పటికి ఒత్తిడి ఏర్పడి, వ్యాధి నిరోధకశక్తి తగ్గి తరుచూ వ్యాధుల బారిన పడడం, మేత తీసుకోకపోవడం వలన పెరుగుదల తగ్గుతుంది. వర్షాకాలంలో ఆకస్మాత్తుగా ఏర్పడే వాతావరణ మార్పుల వలన ప్లవకాలు ఒక్కసారిగా చనిపోతాయి. ఈ పరిస్థితిని 'ప్లాంక్టన్ క్రాష్' అంటారు. చనిపోయిన ప్లాంక్టన్ కుళ్లడం ద్వారా కూడా ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోతుంది.

★ ఇటువంటి సందర్భాలలో వీలయినంత వరకు చెరువుల్లోకి కొత్త నీటిని తోడుకోవాలి. నీటిని పెట్టే అవకాశం లేనప్పుడు పంపుల ద్వారా నీటిని తిరగతోడడం ద్వారా ఆక్సిజన్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. మేతలను, ఎరువులను తాత్కాలికంగా ఆపేయాలి. కాల్షియం పెరాక్సైడ్ ఎకరాకు కిలో లేదా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఎకరాకు లీటరు చొప్పున వాడి తాత్కాలికంగా ఆక్సిజన్‌ను పెంచుకోవచ్చు.

సున్నం వాడకం: ఉదయం సమయాల్లో ఎకరాకు 10 నుండి 20 కిలోల వ్యవసాయ సున్నం వాడకం ద్వారా హఠాత్తుగా పి.హెచ్. విలువలు మారకుండా ఆపి చేపలపై వత్తిడి తగ్గించుకోవచ్చు. సున్నం వాడకం ద్వారా కార్బన్‌డైఆక్సైడ్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

అమ్మోనియం ప్రభావం: వర్షాకాలంలో చేపలు మేతలను తినకుండా వదిలేయడం వల్ల మిగిలిన మేతలు, సేంద్రియ పదార్థాలు కుళ్లడం వలన అమ్మోనియం వంటి విష వాయువులు విడుదలయి చేపలు చనిపోవడానికి కారణమవుతుంది.

– సి.హెచ్.బాలకృష్ణ, డి.చిన్నంనాయుడు, కృషి విజ్ఞానకేంద్రం ఆమదాలవలస

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో 4 రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మనదేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్‌మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు:శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.



★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

ఉత్పత్తి పెంచొద్దు... గిట్టుబాటు ధర ప్రధానం

❖ లోగ్రేడ్ రకం కిలో రూ.100 చొప్పున కొనాలి ❖ సమావేశంలో రైతు ప్రతినిధులు డిమాండ్



రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న బోర్డు సభ్యులు సీతయ్య, బోర్డు ఉన్నతాధికారులు సుబ్బారావు చౌదరి, ఉమామహేశ్వరరావు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యాపారులు ఇండెంట్ ఇచ్చారని పంట పరిమాణం పెంచొద్దు.. మార్కెట్లో తమకు గిట్టుబాటు ధర ప్రధానం అని రైతు ప్రతినిధులు పొగాకు బోర్డు ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. రానున్న సీజన్‌లో పొగాకు సాగుపై అభిప్రాయ సేకరణ నిమిత్తం ఒంగోలులోని పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఎస్ఎల్ఎస్, ఎస్‌బీఎస్ వేలం కేంద్రాల కార్యనిర్వహణాధికారులు, రైతు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడుతూ మార్కెట్లో పొగాకు అమ్మకాలు ప్రారంభిస్తే, జూన్ వరకూ ఎగుమతి అనుమతులు రావేలేదంటూ వ్యాపారులు పొగాకు కొనుగోలు చేయని కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేలం ప్రారంభం నుంచి చివరి వరకూ మార్కెట్‌లో ధరలు నిలకడగా ఉండేలా చూడాలని కోరారు. జిల్లాలో అధికారిక కొనుగోళ్లు పూర్తయి 20 రోజులు గడిచినా ఇంత వరకూ అనధికారిక కొనుగోళ్లకు అనుమతి ఇవ్వకపోవడంపై ప్రశ్నించారు. గత ఏడాది తరహాలోనే బ్యారన్‌కు ఇచ్చిన పంట అనుమతితోపాటు లోగ్రేడ్ రకం కిలో రూ.100 చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

వ్యాపారులు ప్రకటించిన ధరలపై ఆగ్రహం

2017-18 సీజన్‌కు సంబంధించి ఈ నెల 23న హైదరాబాద్‌లో పొగాకు బోర్డు పాలక వర్గ సమావేశం జరగనున్న నేపథ్యంలో ముందుగానే వ్యాపారులు ఇండెంట్‌తోపాటు గ్రేడ్ల వారీగా కొనుగోలు చేసే ధరల వివరాలను అధికారులకు తెలిపారు. వచ్చే సీజన్ కింద ఆంధ్రా సీజన్‌కు 133 మిలియన్ కిలోల పంట తమకు అవసరం ఉందని వ్యాపారులు ఇండెంట్ ఇచ్చారు. కనిష్ఠ గ్యారంటీ ధర(ఎంజీపీ) కింద బ్రైట్ రకం రూ.130 నుంచి రూ.140; మీడియం రకం రూ.110 నుంచి రూ.120; లోగ్రేడ్ రకం రూ.50 నుంచి రూ.60 చొప్పున కొనుగోలు చేస్తామని వెల్లడించారు. ఇదే విషయాన్ని అధికారులు రైతు ప్రతినిధుల దృష్టికి తీసుకురాగా.. వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లోగ్రేడ్ రకం కిలో రూ.50 అంటే.. కాల్చిన ఖర్చులు కూడా దక్కవంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

17 నుంచి అనధికారిక అమ్మకాలు

ఈ నెల 17 లేదా 18 నుంచి జిల్లాలో అనధికార పొగాకు అమ్మకాలు ప్రారంభమవుతాయని బోర్డు సభ్యుడు బాలినేని సీతయ్య తెలిపారు. ఈ ఏడాది రైతుకు సరాసరి ధర రావడానికి బోర్డు చేసిన కృషి స్వల్పమేనని అంగీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎల్ఎస్ రైతులు అనధికారిక కొనుగోళ్లకు అపరాధ రుసుం తొలగించాలని కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌కు విన్నవిస్తే, దాంతో 20 రోజులుగా అనధికారిక కొనుగోళ్లకు అనుమతి మంజూరులో జాప్యం జరిగిందని వివరించారు. సమావేశంలో ప్రొడక్షన్ మేనేజరు ఆర్.సుబ్బారావుచౌదరి, ఎస్ఎల్ఎస్, ఎస్‌బీఎస్ ప్రాంతీయ కార్యనిర్వహణాధికారులు రత్నసాగర్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

డీఎస్పీ శంకర్‌రెడ్డికి అత్యున్నత పురస్కారం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తిరుపతిలో అనిశా డీఎస్పీగా పని చేస్తున్న ఆరుమళ్ల శంకర్‌రెడ్డిని పోలీసు శాఖ అత్యున్నత పురస్కారం 'ఇండియన్ పోలీస్ మెడల్' వరించింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం మల్లెంపూడికి చెందిన ఈయన మీసాల శంకర్‌రెడ్డిగా జిల్లా వాసులకు సుపరిచితులు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఏ, బీఈడీ పూర్తి చేసి ఆరేళ్ల పాటు ప్రభుత్వ అధ్యాపకుడిగా పని చేశారు. 1989లో ఎస్.ఐగా పోలీసు శాఖలో ప్రవేశించి- జిల్లాలోని పొదిలి, సంతనూతలపాడు, మేదరమెట్ల, ఒంగోలు ఒన్ టౌన్, సీసీఎస్ స్టేషన్లలో ఎస్.ఐ.గా విధులు నిర్వహించారు. 2002లో మేదరమెట్ల ఎస్ఐగా ఉన్న సమయంలో అప్పటి పీపుల్స్‌వార్ జిల్లా కార్యదర్శి ఇరనేని శివశంకర్‌ను పట్టుకుని సంచలనం సృష్టించారు. 2005లో సీఐగా పదోన్నతి పొంది యర్రగొండపాలెం, పొదిలి సర్కిళ్లతో పాటు స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టరుగా పని చేశారు. 2011లో డీఎస్పీగా పదోన్నతి పొంది ఒంగోలు డీటీసీ, కృష్ణా జిల్లా నూజివీడుల్లో పని చేశారు. ప్రస్తుతం తిరుపతిలో అనిశా డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసు శాఖలో ప్రవేశించిన నాటి నుంచి 10 ప్రశంసా పత్రాలు, 205 క్యాష్ రివార్డులతో పాటు 2002లో రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకం, 2008లో ఉత్తమ సేవా పతకం, 2015లో రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పతకం, మహోన్నత సేవా పతకానికి ఎంపికయ్యారు. తాజాగా ఇండియన్ పోలీసు మెడల్‌కు ఎంపికయ్యారు. వచ్చే ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.



డీఎస్పీ శంకర్‌రెడ్డి

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.57 పై॥
★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-72, కర్నూలు-72, విజయవాడ-74, తూర్పు, పశ్చిమ గోదావరి-73, చిత్తూరు-82, నెల్లూరు - 82, విశాఖపట్నం - 73, గుంటూరు -74, ఒంగోలు - 76.

ఓపెన్ స్కూల్ సమన్వయకర్తల సమావేశం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఓపెన్‌స్కూల్ సొసైటీ పరిధిలోని కేంద్రాల సమన్వయకర్తల సమావేశం ఈ నెల 16వ తేదీ సర్వశిక్షా అభియాన్ సమావేశ మందిరంలో జరుగనుందని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలపై సమీక్ష జరుగుతుందన్నారు. రాష్ట్ర సమన్వయకర్త శైలజాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. వివరాలకు జిల్లా సమన్వయకర్త గోవిందయ్య, 90101 32122ను సంప్రదించాలన్నారు.


తీర్చిదిద్దిన కవాతు మైదానం


ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

కవాతు మైదానం ముస్తాబు

వర్షంతో వేదిక మారే అవకాశం!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవానికి ఒంగోలులోని పోలీసు కవాతు మైదానం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కొన్ని రోజులుగా ఏర్పాట్లు చేస్తోంది. కలెక్టర్ వినయ్‌చంద్ వేడుకల నిర్వహణపై అధికారులతో సమీక్షలు జరిపారు. సంయుక్త కలెక్టర్ నాగలక్ష్మి కవాతు మైదానాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. కవాతును ఘనంగా నిర్వహించే క్రమంలో పోలీసు బలగాలు రిహార్సల్స్ సైతం చేశారు. కాగా, సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం యంత్రాంగాన్ని ఆలోచనలో పడేసింది. వర్షానికి మైదానం తడిసి ముద్దగా మారింది. దీంతో వేడుకలను మైదానం పక్కనే ఉన్న సీతారామ ఫంక్షన్‌హాలులో నిర్వహించేందుకూ ఏర్పాట్లు చేస్తున్నారు.


కవాతు సాధనలో పోలీసులు

స్వర్ణకాంతులు..


సూక్ష్మ వస్తువుల తయారీలో వెంకటేష్

చీరాల, న్యూస్‌టుడే: చీరాల పడవలవారి వీధికి చెందిన నక్కా వెంకటేష్ అనే స్వర్ణకారుడు తన దేశభక్తిని చాటారు. ఎంతో శ్రమించి 60 మిల్లీగ్రాముల బంగారంతో జాతీయ జెండా, 30 మిల్లీగ్రాములతో రెండు కళ్లజోళ్లు, 90మిల్లీగ్రాములతో ఇండియా పటాన్ని తయారు చేశారు. వృత్తిరీత్యా స్వర్ణకారుడైన వెంకటేష్ దేశంపై ఉన్న భక్తితో తాను వీటిని చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఈ సూక్ష్మ కళ ద్వారా మరిన్ని విభిన్న వస్తువులను రూపొందిస్తానని ఆయన చెప్పారు.



90 మిల్లీగ్రాముల బంగారంతో చేసిన దేశ చిత్రపటం



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. కృతిక నక్షత్రం అష్టమి తిథి. స్వామి, అమ్మవార్లకు ప్రీతిపాత్రమైన వారం. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయశుద్ధికి దర్శనాలు నిలిపివేస్తారు. సాయంత్రం జరిగే పల్లకీసేవలో స్వామి, అమ్మవార్లకు నగరోత్సవం చేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 150 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి).